జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 21 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :298 | పేజీలు : 12 | వెల : 3/-

9440231967 | PRGI No. APTEL/26/A0119,



సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజాసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ తె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యం!



- రోబోటిక్ సర్జరీల నుంచి అవయవ మార్పిడి వరకు ఆధునిక సేవలు
- రూ.1,011 కోట్లతో భారీ వైద్య ప్రణాళికలు
- విజయవాడలో తొలి రోబోటిక్ సర్జరీ కేంద్రం.. ఐదు నగరాల్లో క్యాన్సర్ కేంద్రాలు
- ఐవీఎఫ్, బోన్‌మారో, అరుదైన వ్యాధుల చికిత్సకు ప్రత్యేక సదుపాయాలు
- విజయవాడలో రూ.45 కోట్లతో రోబోటిక్ సర్జరీ కేంద్రం

అమరావతి

రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనా ఆసుపత్రులను అత్యాధునిక వైద్య కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన వైద్య సేవలను ప్రభుత్వ రంగంలోనే అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా రోబోటిక్ శస్త్రచికిత్సలు, ఐవీఎఫ్ కేంద్రాలు, బోన్‌మారో మార్పిడి కేంద్రాలు, అవయవ మార్పిడి విభాగాలు, సమగ్ర క్యాన్సర్ చికిత్స కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించింది. వీటితో పాటు వైద్య విద్య, పరిశోధన, ఐసీయూ సదుపాయాలను బలోపేతం చేసేందుకు మొత్తం - మిగతా3లో




యుద్ధాల వేళ భారత్ శాంతి సందేశం!

- సాంస్కృతిక బంధాలే ప్రపంచ శాంతికి భరోసా: ప్రధాని మోదీ
- పురానా ఖిలా వేదికగా తొలి ఎన్‌సీఓ నాగరికతల సంభాషణల వేదిక ప్రారంభం
- సభ్య దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి పిలుపు
- ప్రాచీన గ్రంథాల డిజిటలీకరణకు ఏఐ సాంకేతికత వినియోగించాలని సూచన
- ఉమ్మడి పరిశోధనలు, విశ్వవిద్యాలయాల మధ్య సహకారానికి ప్రతిపాదన
- బౌద్ధ వారసత్వం, సిల్క్ రూట్ ఆధారంగా హెరిటేజ్ సర్క్యూట్ల అభివృద్ధి
- సాంస్కృతిక ఉత్సవాలు, కళాకారుల మార్పిడితో దేశాల మధ్య సాన్నిహిత్యం

ఏపీఎండీసీకి మహర్దశ

- ఎన్ఎండీసీ స్థాయికి తీర్చిదిద్దుతాం!
- సంస్థను అత్యున్నత మైనింగ్ కంపెనీగా అభివృద్ధి చేయాలి
- వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఐపీఓకు వెళ్లేలా ప్రణాళిక
- 582 ఖనిజ ప్రాంతాల గుర్తింపు.. 209 క్లస్టర్లుగా విభజన
- పెండింగ్ లీజులు, రెన్యువల్స్ పరిష్కారంతో రూ.400 కోట్ల ఆదాయం



అమరావతి

రాష్ట్రంలోని అపారమైన ఖనిజ సంపదను ఆర్థికాభివృద్ధికి కీలక వనరుగా మలచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)ను జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) తరహాలో అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఖనిజ వనరులను కేవలం ఆదాయార్జనకే పరిమితం చేయకుండా, వాటికి అదనపు విలువ కల్పించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అవసరమైన చోట ప్రైవేట్ ఏజెన్సీల సహకారం తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖనిజ అన్వేషణ చేపట్టాలని ఆదేశించారు. గనుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపు, వాటి సమర్థ వినియోగం, వేలం ప్రక్రియ, ఆదాయార్జన అవకాశాలపై అధికారులతో చర్చించారు. ఏపీఎండీసీని స్టాక్ మార్కెట్‌లో నమోదు చేసేందుకు ఐపీఓకు వెళ్లే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఐపీఓ ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంస్థ ఈక్విటీ - మిగతా3లో

విమానాశ్రయ తరహాలో ఎయిర్ కాన్‌కోర్స్



- విశాఖ రైల్వే స్టేషన్‌కు అంతర్జాతీయ హంగులు!
- రూ.660 కోట్లతో ఆధునికీకరణ పనులు
- 8 నుంచి 14కు పెరగనున్న ప్లాట్‌ఫారాలు
- ఒకేసారి 4 వేల మంది ప్రయాణికులకు వసతి కల్పించే ఎయిర్ కాన్‌కోర్స్
- 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం

విశాఖపట్నం

విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు, దేశంలోని అత్యుత్తమ రైల్వే స్టేషన్లలో ఒకటిగా తీర్చిదిద్దేందుకు ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందుకోసం చేపట్టిన ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని గతంలో ఉన్న రూ.450 కోట్ల నుంచి రూ.660 కోట్లకు పెంచారు. ప్లాట్‌ఫారాల సంఖ్యను 8 నుంచి 14కు పెంచేందుకు - మిగతా3లో



భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ప్రపంచ దేశాల ఆసక్తి

- మరో 8-9 ద్వైపాక్షిక ఒప్పందాలకు అవకాశం
- భారత్‌లో డిజైన్, పరిశోధన కేంద్రాల ఏర్పాటుపై అమెరికా సంస్థల దృష్టి
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్
- తాను ఏ దేశానికి వెళ్లినా భారత్‌తో ఎఫ్‌టీఏ కుదుర్చుకోవాలనే అభ్యర్థనలు వస్తున్నాయి

రైతులకు అండగా కేంద్రం నిలవాలి

- తుఫాన్ల దెబ్బకు విలవిలలాడుతున్న ఉద్యాన రైతులు!
- అదనపు సాయం అందించండి.. కేంద్రానికి చంద్రబాబు లేఖ
- 18 జిల్లాల్లో 29,960 హెక్టార్లలో పంట నష్టం.. 71,576 మంది రైతులకు దెబ్బ
- పునరుద్ధరణకు రూ.96.33 కోట్ల ఆర్థిక సహాయం కోరిన సీఎం



అమరావతి

వరుస తుఫాన్లతో తీవ్రంగా నష్టపోయిన ఉద్యాన పంటల రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి అదనపు ఆర్థిక సహాయం కోరింది. అర్నబ్, మురసు తుఫాన్ల ప్రభావంతో దెబ్బతిన్న తోటల పునరుద్ధరణకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు శుక్రవారం లేఖ రాశారు. తుఫాన్ల కారణంగా రైతులకు జరిగిన - మిగతా3లో

ఎవరి ఆకలి తీరడం లేదో దేశానికి తెలుసు!



- మోదీ వ్యాఖ్యలకు రాహుల్ ఘాటు కౌంటర్.. ప్రభుత్వ ఆర్థిక విధానాలపై విమర్శలు
- పారిశ్రామికవేత్తలపై ప్రధాని వ్యాఖ్యలతో రాజకీయ దుమారం
- విమానాశ్రయాలు, ఓడరేవులు కొందరి చేతుల్లోనే: రాహుల్ ఆరోపణ
- నోట్ల రద్దు, జీఎస్టీతో చిన్న వ్యాపారాలకు నష్టం: కాంగ్రెస్ విమర్శ



సీఈసీ, ఈసీ నియామక చట్టంపై లీకాల్ పిటిషన్ తిరస్కరణ!

- ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనమే విచారిస్తుంది: సీజేఐ సూర్యకాంత్
- ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణయం
- గతంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన ద్విసభ్య ధర్మాసనం
- జస్టిస్ దత్తా, జస్టిస్ శర్మ మధ్య భిన్నాభిప్రాయాలు
- సీఈసీ, ఈసీల ఎంపిక కమిటీ కూర్పుపై న్యాయస్థానంలో విచారణ
- న్యాయమూర్తి పదవీ విరమణ చేసినా విచారణకు అడ్డంకి లేదన్న సీజేఐ

పట్టాలెక్కనున్న తొలి స్వదేశీ బుల్లెట్ ట్రైన్!

- 2027 చివర్లో తొలి సర్వీసుకు సన్నాహాలు.. సూరత్--వాపి మధ్య ప్రారంభం
- 2027 మధ్య నాటికి ట్రాక్ ట్రయల్స్ ప్రారంభించే లక్ష్యం
- గంటకు 280 కి.మీ. వేగంతో ప్రయాణం
- BEML, ICF సంయుక్తంగా దీ28 రైలు తయారీ
- 8 కోచ్‌లు.. ఒకేసారి 557 మంది ప్రయాణించే అవకాశం
- ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు
- ముంబయి--అహ్మదాబాద్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గింపు



బొల్లవరం సర్పంచ్ బరిలో బోరెల్లి శేషన్న.. వైసీపీ అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం!

ఎం.కాం., బీఈడీ విద్యార్హతలతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందడుగు..

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో ప్రచారానికి సన్నద్ధం





ప్రజా జ్యోతి -- నందికొట్కూరు: నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామ పంచాయతీ ఎన్నికలు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతున్నాయి. గ్రామ సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బోరెల్లి శేషన్న పేరు తెరపైకి రావడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఎం.కాం., బీఈడీ విద్యార్హతలు కలిగిన బి. శేషన్న విద్యావంతుడిగా గ్రామ ప్రజలకు పరిచయం ఉన్న వ్యక్తి. విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగిన వ్యక్తి గ్రామ పాలనలో ఉంటే అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తుందనే అభిప్రాయం ఆయన అనుచరుల్లో వ్యక్తమవుతోంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో బోరెల్లి శేషన్న సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు రావడం బొల్లవరం వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆయన విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం, అభ్యర్థి తరపున మద్దతు కూడగట్టడం వంటి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి అంశాలు ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యావంతుడైన అభ్యర్థిగా బోరెల్లి శేషన్న బరిలోకి దిగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మొత్తంగా బొల్లవరం గ్రామంలో సర్పంచ్ ఎన్నిక ఈసారి హోరాహోరీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల బలాబలాలు, స్థానిక నాయకుల మద్దతు, గ్రామ ప్రజల అభిప్రాయాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నాయి. ప్రచారం ప్రారంభమయ్యే కొద్దీ గ్రామ రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి.

రావులపాలెంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవా శిబిరం.





రావులపాలెం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యానుగ్రహంతో రావులపాలెంలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి నెల 3వ గురువారం నిర్వహించే ఉచిత వైద్య సేవా శిబిరం ఈ నెల కూడా నిర్వహించారు. ఈ శిబిరంలో హోమియో, చర్మవ్యాధులు తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, మందులు అందజేశారు.

హోమియో వైద్య సేవలు

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హోమియో వైద్య సేవలు అందించారు. హోమియో వైద్య నిపుణులు డాక్టర్ నాగులపల్లి శ్రీనివాస్ (బి.హెచ్. ఎం.ఎస్.) రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ విభాగంలో మొత్తం 71 మంది ఓపీ సేవలు పొందారు.


చర్మవ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చర్మవ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్య సేవలు అందించారు. చర్మవ్యాధుల నిపుణులు రావులపాలెంలోని అమృత చర్మవ్యాధుల ఆసుపత్రి డాక్టర్ సత్తి సూర్య అమృత బిందు (ఎం.డి., డి.వి.ఎల్.)రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ విభాగంలో మొత్తం 62 మంది ఓపీ సేవలు పొందారు.

సేవాదళ్ సభ్యుల సమన్వయం

ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు రోగులను పరీక్షించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల పురుష సేవాదళ్, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాలను సమన్వయం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

వివాహానికి హాజరైన కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె:నవంబర్=20 ప్రజాజ్యోతి బనగానపల్లె నియోజకవర్గం అవుకు గ్రామం శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు కునుకుంట్ల వెంకట రాముడు గారి కుమార్తె వివాహానికి హాజరైన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి కునుకుంట్ల రామన్న, సూర కిషోర్,వాయునంద గౌడ్,మెట్టుపల్లి రమణ,నారాయణ తదితరులు పాల్గొన్నారు

పార్థివ దేహానికి నివాళు లర్పించిన బీసీ ఇందిరారెడ్డి



బనగానపల్లె:నవంబర్=20 ప్రజాజ్యోతి అవుకు మండలం గుండ్ల సింగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ఉమ్మడి ఆది హుస్సేన్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారనే విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

హటహాసంగా వార్డు మెంబర్ సర్పంచ్ నామినేషన్



కోవెలకుంట్ల:నవంబర్=20 ప్రజాజ్యోతి కోవెలకుంట్ల మండలం లోని కంపమల్ల గ్రామ పంచాయతీ మరియు వార్డు మెంబర్ గా వైఎస్ఆర్ బలపరిచిన అభ్యర్థిగా పాతకంట వనజా రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు సోముల వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ లోకేశ్వరరెడ్డి మాజీ ఎంపీటీసీ సోములసుదాకర్ రెడ్డి పాల్గొన్నారు

20 ఏళ్ల రాజకీయ అనుభవంతో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం

కొణిదెల గ్రామ అభివృద్ధే లక్ష్యంగా మొగిలి కుటుంబం అడుగులు



ప్రజా జ్యోతి -- నందికొట్కూరు నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో రానున్న సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మొగిలి పీక్కిరమ్మ (భర్త చిన్న శివన్న) మరోసారి సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ ఆశీస్సులతో ఎన్నికల పోటీకి సన్నద్ధమవుతున్నారు. మొగిలి కుటుంబానికి కొణిదెల గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా మొగిలి శివన్న గత 20 సంవత్సరాలుగా రాజకీయ రంగంలో కొనసాగుతూ గ్రామ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. గ్రామ సమస్యలు, ప్రజల అవసరాలపై అవగాహనతో రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన అనుభవం తమకు కలిసివస్తుందని మొగిలి కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించిన శివన్న బోరు వేయించి, పైపులైన్ ద్వారా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించి దాహార్తిని తీర్చినట్లు గ్రామస్తులు గుర్తుచేసుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం, గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో మొగిలి కుటుంబం మరోసారి ఎన్నికల రంగంలోకి రావడంతో కొణిదెల గ్రామంలో రాజకీయ చర్చ మొదలైంది. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజల తీర్పు ఎలా ఉండబోతుందో వేచి చూడాలి.

ముగతి సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల లీలావతి

నామినేషన్ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

టీడీపీ అభ్యర్థి లీలావతి



నందవరం, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): నందవరం మండలం ముగతి గ్రామ టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల లీలావతి నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముగతి ఈరన్న గౌడ్ ఆశీస్సులతో, ముగతి భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమె నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు టీడీపీ అభ్యర్థి లీలావతికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ ఆలమూరు మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబుకు ఘన సన్మానం



ఆలమూరు, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):ఆలమూరు మండలంలో ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ఆలమూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబును కొత్తగా ఎన్నికైన ఎంపీపీ, వైస్ ఎంపీపీతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా సన్మానించారు.కొత్తపేట నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు సహాయ సహకారాలతో ఆలమూరు మండలంలో పార్టీ అభ్యర్థులు విజయాలు సాధించడంలో ఈదల సత్తిబాబు కీలకంగా వ్యవహరించారని నాయకులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులు విజయం సాధించడంలోను, అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యధిక మెజారిటీతో ఆలమూరు జెడ్పీటీసీ అభ్యర్థి దొండపాటి సుబ్బరాజు విజయం సాధించడంలోను ఆయన కృషి ఉందని కొనియాడారు.పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, అభ్యర్థులకు అండగా నిలిచి ఎన్నికల సమయంలో ఈదల సత్తిబాబు నిరంతరం పనిచేశారని తెలిపారు. ఆయన మృదుస్వభావం, ఆత్మీయత, అందరినీ కలుపుకుపోయే విధానం, పార్టీ పట్ల అంకితభావాన్ని నాయకులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీ సూరపురెడ్డి జయలక్ష్మి, వైస్ ఎంపీపీ ఈదల రామారావు (రాంబాబు) ఆధ్వర్యంలో ఈదల సత్తిబాబును శాలువాతో సత్కరించి,పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ఆలమూరు మండలంలో పార్టీ బలోపేతానికి, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలకు ఇదే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, జనసేన పార్టీ నాయకులు నాగిరెడ్డి మహేష్, సోము శ్రీను, ఆళ్ల చిన్న తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మినర్వాలో మెగా రక్తదానం శిబిరం





కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (నవంబర్ 20) స్థానిక ప్రత్తిపాడు మినర్వా విద్యా సంస్థల్లో ఎన్ఎస్ఎస్ ,ఎన్సిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విద్యా సంస్థల చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ గారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరితోని రక్తదానం చేయడం వల్ల కలిగేటువంటి ఉపయోగాలు గురించి క్లుప్తంగా వివరించారు. రక్తదానానికి మించిన దానం మరొకటి లేదు అని అభివర్ణించారు. ఈ రక్తదాన శిబిరాన్ని పెద్దాపురంకి చెందిన రోటారి బ్లడ్ సెంటర్ వారు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాన్ని మినర్వా విద్యాసంస్థల కరస్పాండెంట్ ముత్యాల మురళీకృష్ణ గారు రక్తదానం చేయడంతో ప్రారంభించారు. తర్వాత కళాశాలకు చెందిన సుమారు 50 మంది ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్, ఫార్మా మెడికల్ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సేకరణ అనంతరం రక్తదాతలందరికీ రోటారి బ్లడ్ సెంటర్ వారు ప్రశంసా పత్రాలను కరస్పాండెంట్ ముత్యాల మురళీకృష్ణ గారు చేతుల మీదుగా అందజేశారు. మరియు ఈ కార్యక్రమానికి రక్తం దానం చేసిన దాతలు అందరికీ తమ సంస్థ తరపున లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తామని రోటారి బ్లడ్ బ్యాంక్ తరపున డాక్టర్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.హరిబాబు గారు మరియు జూనియర్ విభాగ్ ఎన్సిసి అధికారి .రవికుమార్ పాల్గొన్నారు.

పోలవరం జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి ప్రమాణస్వీకారం

రంపచోడవరంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎటపాక టీడీపీ నాయకులు..గజమాలతో ఘన సన్మానం



ఎటపాక, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా అడ్డతీగల జడ్పీటీసీ సభ్యురాలు వంతల రాజేశ్వరి శుక్రవారం ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టి చరిత్రలో నిలిచిన ఆమెకు అభినందనలు తెలిపేందుకు జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎటపాక మండలానికి చెందిన టీడీపీ నాయకులు రంపచోడవరంలోని జడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో వంతల రాజేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో జిల్లా అభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి నాయకత్వం ముందుకు సాగాలని ఎటపాక టీడీపీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, ఎటపాక సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, నాయకులు గుత్తా వెంకన్న, ఏపూరి వెంకటేశ్వరరావు, పాయం దేవి, నలజాల మధు, పసుపులేటి రాంబాబు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన. ప్రతి వార్డులో ఫిర్యాదు బాక్సులు

ఢిల్లీ రాజకీయాల నుంచి గల్లీ రాజకీయాల వరకు అవగాహన. ప్రజలతో మమేకమయ్యే నాయకులకే పట్టం కట్టాలి



బాపట్ల నవంబర్ 20 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేందుకు వచ్చే నాయకులు.. గెలిచిన తర్వాత కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే నాయకులకే ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలనే సందేశంతో బాపట్లలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం సాగించింది. ఢిల్లీ రాజకీయాల నుంచి గల్లీ రాజకీయాల వరకు తనకు అవగాహన ఉందని, అయితే సామాన్య ప్రజలతో కలిసి మమేకమై పనిచేయడంలోనే నిజమైన ఆనందం ఉందని మాజీ మంత్రి జేడీ శీలం వ్యాఖ్యానించారు.బాపట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా పాల్గొన్న ఆయన, రాజకీయాల్లో పదవుల కంటే ప్రజలతో ఉండే అనుబంధమే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకత్వం ఉంటేనే పట్టణానికి నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని వెళ్లే రాజకీయ శక్తి కాంగ్రెస్ పార్టీయేనని, అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ప్రచార హామీలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట అంజిబాబు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించే ప్రతి వార్డులో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందులో వేస్తే సంబంధిత కౌన్సిలర్లు వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యల కోసం నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితి కాకుండా, ప్రజల సమస్యలు తెలుసుకునే బాధ్యతను ప్రజాప్రతినిధులే తీసుకునే విధంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన అభ్యర్థులకు అవకాశం కల్పించామని, గెలిచిన తర్వాత కూడా ప్రజల మధ్యనే ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తారని భరోసా ఇచ్చారు. మొత్తంగా కాంగ్రెస్ ప్రచారంలో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, వార్డుల వారీగా సమస్యల పరిష్కారం ప్రధాన అంశాలుగా ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ప్రేమ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజ్, కుమార్, రవి, బాజీ తదితరులు పాల్గొన్నారు.

అశేష జనవాహిని మధ్య గోకవరం సర్పంచ్ అభ్యర్థిగా పదిలం కనక లక్ష్మి మురళి నామినేషన్







కంబాల ఆధ్వర్యంలో నామినేషన్‌కు పోటెత్తిన జనం.....

తీన్మార్ డప్పుల మోత, బాణసంచా కాల్పులతో భారీ ర్యాలీ...

తరలివచ్చిన, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు....

నవంబర్ 20: గోకవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జనసేన నాయకులు పదిలం మురళి సతీమణి పదిలం కనకలక్ష్మి మురళి నామినేషన్ కార్యక్రమం శుక్రవారం అశేష జనవాహిని మధ్య అత్యంత ఘనంగా జరిగింది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు బలపరిచిన అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమానికి బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజల కోలాహలం, నాయకులు, కార్యకర్తల ఉత్సాహంతో గోకవరం గ్రామం జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత అరవపేటలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై, దేవిచౌక్‌కు చేరుకుంది. అక్కడ కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కంబాల శ్రీనివాసరావు, సర్పంచ్ అభ్యర్థి పదిలం కనకలక్ష్మి మురళి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం దేవిచౌక్ నుంచి గోకవరం ప్రధాన రహదారి మీదుగా గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కొనసాగింది. తీన్మార్ డప్పుల మోతలు, బాణసంచా కాల్పులు, బీజేపీ, జనసేన శ్రేణుల ఉత్సాహంతో ర్యాలీ ఆద్యంతం సందడిగా సాగింది. అడుగడుగునా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో కంబాల శ్రీనివాసరావు సమక్షంలో పదిలం కనక వరలక్ష్మి మురళి గోకవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గోకవరం గ్రామ సర్పంచ్‌గా పదిలం కనకలక్ష్మి మురళిని ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధర్మాన్ని కాపాడుతూ, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే నాయకులకు ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రంపచోడవరం, జగ్గంపేట, పోలవరం మూడు నియోజకవర్గాల పరిధిలో తన సొంత నిధులతో ఇప్పటికే కోట్లాది రూపాయలు వెచ్చించి విద్య, వైద్యం, ఆర్థిక సహాయం, ఆధ్యాత్మిక రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వెల్లడించారు. ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని, పదవులు, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత సంపాదనతోనే ప్రజలకు సేవ చేస్తున్నానని స్పష్టం చేశారు. అదేవిధంగా గోకవరం గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా తన సొంత నిధులు వెచ్చించి తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో గోకవరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన సంకల్పమని, కంబాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజల ఆశీస్సులు, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకుడు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు..

దేవనకొండ: గ్రామ అభివృద్ధి కోసం ఒకటైన రాజకీయ పక్షాలు.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ (రాఘవేంద్ర). దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఆసక్తికరంగా పరిమాణం జరిగింది. వైసీపీ అభ్యర్థి కొత్త కాపు వేదావతికి టిడిపి. జనసేన. వామపక్షాలు. మద్దతు ప్రకటించాయి. వేదావతి భర్త మధుసూదన్ రెడ్డి సింగరేణి విశ్రాంతి ఉద్యోగి. ఆయనకు గ్రామంలో ఉన్న పరిచయాలు. సత్సంబంధాలు నేపథ్యంలో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా వేదావతికి మద్దతు తెలిపినట్లు జనసేన నాయకుడు వెంకప్ప గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు ఏకతాటిపైకి రావడం చర్చనీసమైనది.

గ్రామాల అభివృద్ధికి నూతన జెడ్పీ పాలకవర్గం కృషి చేయాలి

ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యం కావాలి. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లా పరిషత్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ పూషడపు రోహిణి, వైస్ చైర్‌పర్సన్ కలవకూరి పిచ్చమ్మలకు అభినందనలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాపట్ల జిల్లా సమగ్ర అభివృద్ధికి నూతన పాలకవర్గం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

గోకవరం సమగ్ర అభివృద్ధే లక్ష్యం.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటాం

: మాజీ సర్పంచ్ బత్తుల సత్తిబాబు

వైఎస్సార్సీపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబు నామినేషన్



గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) నవంబరు20: గోకవరం మేజర్ పంచాయతీని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని మాజీ సర్పంచ్ బత్తుల సత్తిబాబు స్పష్టం చేశారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించామని గుర్తుచేశారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మద్దతుతో తన భార్య బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపిస్తే నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో మెరుగుపరచడంతో పాటు సంత మార్కెట్ భవనాలను ఆధునీకరిస్తామని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేకంగా సులభ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. చిన్నారుల కోసం ఆటస్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు.గోకవరం మేజర్ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమకు ఒక అవకాశం కల్పించాలని, సర్పంచ్ అభ్యర్థి బత్తుల శ్రీలక్ష్మి సత్తిబాబును అఖండ మెజార్టీతో గెలిపించాలని బత్తుల సత్తిబాబు ప్రజలను కోరారు.

మత సామరస్యమే లక్ష్యంగా అన్నం సతీష్ ప్యానల్ ప్రచారం

సీబీజెడ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు. మసీదులో ముస్లిం సోదరులతో అన్నం సతీష్, ప్యారీ సునీల్ ఆత్మీయ భేటీ



బాపట్ల నవంబర్ 20 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల పురపాలక ఎన్నికల నేపథ్యంలో అన్నం సతీష్ ప్రభాకర్ తన ప్యానల్ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఇండిపెండెంట్ చైర్మన్ అభ్యర్థి ప్యారీ సునీల్ కుమార్‌తో కలిసి పట్టణంలోని వివిధ ప్రార్థనా మందిరాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తొలుత సీబీజెడ్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ సోదరులను కలుసుకున్నారు. అనంతరం బాపట్ల మసీదును సందర్శించి ముస్లిం సోదరులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి ప్యారీ సునీల్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు తనకు కేటాయించిన కప్పు సాసర్ గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు తెలపాలని కోరారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికల బరిలో ఉన్నామని, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతామని పేర్కొన్నారు.అన్నం సతీష్ ప్రభాకర్ స్వయంగా పాల్గొని తన ప్యానల్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకత సంతరించుకుంది. చర్చి, మసీదు సందర్శనల సందర్భంగా ఆయా వర్గాల ప్రజలను కలుసుకొని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కత్తిపూడి హైస్కూల్‌లో బాలల హక్కుల దినోత్సవం

-- బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన



శంఖవరం నవంబర్ 20: (ప్రజాజ్యోతి న్యూస్) బాలల హక్కుల దినోత్సవం మరియు బాల్యవివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా శంఖవరం ప్రాజెక్టు పరిధిలోని కత్తిపూడి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సిహెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, శంఖవరం ప్రాజెక్టు సీడీపీఓ పి. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ జగ్గరపు విజయ మాట్లాడుతూ, ప్రతి బాలబాలికకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కు ఉంటాయని తెలిపారు. బాలలకు ఏదైనా ఆపద ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారులను సంప్రదించాలని, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.సెక్టార్ సూపర్‌వైజర్ బి. రజిని మాట్లాడుతూ, బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేయరాదని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.జి.ఎం.ఎస్.కె. పరమేశ్వరి మాట్లాడుతూ, విద్యార్థులకు పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. మంచి స్పర్శ – చెడు స్పర్శ మధ్య తేడా, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం గురించి వివరించారు.అనంతరం బాల్యవివాహాలను అడ్డుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరు సర్పంచ్ అభ్యర్థి భర్త శ్రీకాంత్ రెడ్డి గెలుపు కోసం భార్య ఇంటింటి ప్రచారం



చెన్నూరు ప్రజా జ్యోతి నవంబర్ 20 చెన్నూరు మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం మద్దతుగా యువకుడు విద్యావంతుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర పెడ పల్లె శ్రీకాంత్ రెడ్డి విజయం కోసం కోసం ఆయన భార్య పెడబల్లె ప్రియాంక చెన్నూరు గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు శుక్రవారం ఆమె తోటి మహిళలతో కలిసి చెన్నూరు గ్రామంలోని పార్క్ వీధి, బ్రాహ్మణ విదే, దేవాంగ విధి, భవాని నగర్, స్టేట్ బ్యాంకు , రామాలయం వీధి ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ భర్తకు ఓటు వేసి గెలిపించాలని ఆమె మహిళలకు, పురుషులకు, పెద్దలకు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు, ఆమె మాట్లాడుతూ తన భర్త శ్రీకాంత్ రెడ్డి యువకుడు, ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో మొదటిసారి రాజకీయ రంగ ప్రవేశం చేశారని మేజర్ గ్రామపంచాయతీ అయినా చెన్నూరు పంచాయతీకి సర్పంచి గా పోటీ చేస్తున్నాడని తమందరు ఆయన ఆశీర్వదించాలని, మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో పొట్టి పార్టీ రాజేశ్వరి, పొట్టి పాటి రాణా ప్రతాప్ రెడ్డి, అమర్నాద్ రెడ్డి, పొట్టిపాటి రాజేశ్వరి, పొట్టిపాటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఏకగ్రీవాల ముసుగులో ప్రజాస్వామ్యానికి తూట్లు...

ఓటు హక్కును కాలరాస్తోంది ఎవరు?

కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 20 : కుక్కునూరు మండలంలో పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏకగ్రీవాల పేరుతో జరుగుతున్న తతంగం ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తోంది. గ్రామాల్లో ప్రజల అభిప్రాయంతో కాదు,రాజకీయ పార్టీలు తమలో తాము మాట్లాడుకుని, కుమ్మక్కై చేస్తున్న ఎత్తుగడగానే ఏకగ్రీవాలుగా మారిపోయాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

ఖర్చుల భారం తగ్గించడం కోసమా?

ఎన్నికలంటే లక్షల రూపాయల ఖర్చు.పోటీ పెడితే ప్రచారం, వాహనాలు,ఇలా భారం తడిసి మోపెడు అవుతుందని రాజకీయ నాయకులు భావిస్తున్నారు.ఆ భారాన్ని తగ్గించుకోవడానికి, తమ జేబుకు చిల్లు పడకుండా ఉండటానికి పార్టీలు ఒకరితో ఒకరు మాట్లాడుకుని,"నువ్వు ఈ గ్రామం తీసుకో,నేను ఆ గ్రామం తీసుకుంటా"అన్నట్లుగా పంచాయతీలను పంచుకుంటున్నారన్న ఆరోపణలు మండలంలో బలంగా ఉన్నాయి.ఇది గ్రామ ఐక్యత కాదు, నాయకుల స్వార్థం.ప్రజల కోసం కాదు,తమ ఖర్చు తగ్గించుకోవడం కోసం వేసిన ఎత్తుగడ అని గ్రామస్తులు మండిపడుతున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాలరాస్తోంది ఎవరు?

ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైనది ఓటు హక్కు.ఒక ఓటరు తన గ్రామానికి ఎవరు సర్పంచ్ కావాలో తాను నిర్ణయించుకునే హక్కు అది.కానీ కుక్కునూరు మండలంలో ఆ హక్కును ప్రజల నుంచి లాగేసుకుంటున్నారు.గ్రామ పెద్దల పేరుతో,పార్టీల ఒప్పందంతో, "ఏకగ్రీవం చేస్తేనే గ్రామానికి మంచిదన్న భయంతో ప్రజల నోరు మూయిస్తున్నారు.ఇది ఏకాభిప్రాయం కాదు,ఇది బలవంతపు ఏకగ్రీవం.ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమే.ప్రజల మనసును గెలవలేని వారు,ప్రజల ఓటు హక్కును లాక్కుని గెలిచామని చెప్పుకోవడం గెలుపెనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

యువత ప్రశ్నిస్తోంది...

కుక్కునూరు మండలంలో యువత ఇప్పుడు నిలదీస్తోంది.మాకు పోటీ చేయాలని ఉంది,మాకు ఓటు వేయాలని ఉంది.మా గ్రామ భవిష్యత్తును మేమే నిర్ణయించుకుంటాం. కొందరు నాయకుల ఖర్చు తగ్గించడం కోసం మా ఓటు హక్కును ఎందుకు బలి చేయాలి అని వారు ప్రశ్నిస్తున్నారు.ఏకగ్రీవం అనేది గ్రామ ప్రజలందరి మనస్ఫూర్తిగా జరిగితే అది గౌరవం.కానీ పార్టీల కుమ్మక్కుతో,ఖర్చు తగ్గించుకోవడం కోసం జరిగితే అది ప్రజాస్వామ్యానికి ద్రోహం. కుక్కునూరు మండల ప్రజలు ఇప్పుడు తేల్చుకోవాలి.తమ ఓటు హక్కును కాపాడుకుంటారా? లేక నాయకుల ఒప్పందాలకు బలి ఇస్తారా?

వైద్య సేవల్లో అగ్రగామి!..















పి. హెచ్.సి,ఆవరణలో పారిశుధ్యానికిపెద్దపీట!..

అవసరమైన మేర సకాలంలో అద్భుతమైన వైద్య సేవలు!..

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..

వరరామచంద్రాపురం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి) వైద్య సేవల్లో శుభ్రతలో రేఖపల్లి పి.హెచ్.సి, అద్భుతంగా ఉందనడంలో సందేహాలు అవసరంలేదని, గతంలో ప్రతీ చిన్న అనారోగ్యం సమస్య వచ్చినా! రాజమహేంద్రవరం, భద్రాచలం, ఖమ్మం, కొత్తగూడెం, పట్టణాలకు వెళ్లి వైద్య సేవలు పొందేవారు. ప్రస్తుతం మారిన పరిస్థితులు, వరరామచంద్రాపురం, మండల పరిధిలోని రేఖపల్లి, జీడిగుప్ప, పి.హెచ్. సి, ల్లో ప్రతీరోజూఉదయం నుండి సాయంత్రం,వరకు నాన్ స్టాప్, చికిత్సలు అందిస్తూ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, డాక్టర్ పృధ్వీరాజ్, ఆయుర్వేద వైద్యురాలు, స్వర్ణలత సేవలందిస్తున్నారు. గురువారం, శుక్రవారం, ప్రజాజ్యోతి ప్రతినిధి, పరిశీలించారు. ఎప్పటికప్పుడు, పి.హెచ్.సి,ని పరిశుభ్రంగా ఉంచుతూ, 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ మండల ప్రజలకు మన్ననలు పొందుతున్నారు. ఉదయం 8 గంటల, నుండే "ఓపీ" లోకి డాక్టర్ వచ్చి రోగులను పరీక్షిస్తూ అవసరమైన టెస్టులు పి. హెచ్.సి, లోనే నిర్వహిస్తూ రోగులకు అద్భుతమైన సేవలందిస్తున్నారు. నూతన భవనం నిర్మాణం జరిగిన తర్వాత వైద్య సేవలు విస్తృతంగా చేరువయ్యాయి. అవసరమైతే తప్ప అన్నీ చికిత్సలు పి.హెచ్.సి, లోనే చేస్తూ ఆదర్శంగా నిలిశారు. నెలలో ఒకరోజు గైనిక్ సేవలు, చిల్డ్రన్స్ సేవలు, సర్జన్సేవలు, అందుబాటులోకి, తెస్తే ఏజెన్సీ ప్రజలు కోరుకునే అద్భుతమైన అన్నీ రకాలు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లేనని, ప్రజలు కోరుతున్నారు. ఉచిత పథకాల కన్నా, ఉచిత వైద్య సేవలు, అందిస్తే ప్రజలు అనారోగ్యానికి గురైన సందర్భంలో, ఉచిత సేవలు పొందే అవకాశం ఉంటాయని, విశ్వశిస్తున్నారు.

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్ మాట్లాడుతూ!..

ఈ సందర్భంగా మెడికల్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ సీజన్, ఆన్ సీజన్, అనే తేడాలేకుండా రోగులు, వస్తున్నారని సిబ్బంది మంచిగా "రీసీవ్" చేసుకుని, రోగులను వైద్యులకు చూపించడం, లాబ్ టెక్నీషియన్, టెస్టులు నిర్వహించడం, డాక్టర్ వైద్య సేవలు, ఫార్మాసిస్ట్ మందులు ఇవ్వడం, ఒక శిష్టమేటిక్ మెయింటినెన్స్ చేస్తున్నామని వివరించారు. అందుకే వరరామచంద్రాపురం,మారుమూలఅన్నీ గ్రామాలనుండి వైద్య సేవల కోసం ప్రజలు వస్తున్నారని చెప్పారు.రోజు,రోజుకూ ఓపీ, రోగుల సంఖ్య పెరుగుతుందని, మేము అందించే సేవలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని, విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. విస్తృతంగా ఏజెన్సీ గ్రామాల్లో మెడికల్ క్లినిక్ లు, ఏర్పాటు చేసి వైద్యసేవలు అందిస్తున్నామని, సూచించారు. ధోమ తెరలు పంపిణీ చేశామని, ఫాగింగ్ చేస్తున్నామని ప్రస్తుతం మలేరియాఅదుపులోనే ఉందని తెలిపారు. డోర్ "టూ" డోర్, విజిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఆశాలు నిత్యంగ్రామాల్లో పర్యటించి అవసరమైన సేవలు చేస్తున్నారని, హెల్త్ అసిస్టెంట్లు, విజిట్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజూ ఓపీ, 100 మందికి పై గానే ఆసుపత్రికి వస్తున్నట్లు వివరించారు. ఇన్ పేసేంట్లు కూడా ఉంటున్నారని, సూచించారు.

దోచుకోవడం దాచుకోవడం సిరివెళ్ల మండలంలో కూటమి ప్రభుత్వంకు బిగ్ షాక్ ఇచ్చిన వైఎస్ఆర్సిపి పార్టీకి పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి నాయక్ ముజఫర్ హుస్సేన్



నంద్యాల సిరివెళ్ల:నవంబర్=20 ప్రజాజ్యోతి సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్న 1,2,3 వార్డులలో జోరుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ పార్టీ తరపున సర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థి నాయక్ ముజఫర్ హుస్సేన్ సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ పార్టీ కార్యాలయం నుంచి వైయస్సార్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బస్సాపురం అబ్దుల్ సలాం వైయస్సార్ పార్టీ తరఫున నిలబడిన సర్పంచ్ నాయక్ ముజఫర్ హుస్సేన్ అలాగే 18 వార్డులో ఉన్న వార్డు నెంబర్లను బలపరుస్తూ ప్రచారంలో ముందుకు సాగించారు ఈ విధంగా సర్పంచ్ గా పోటీ చేసిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి నాయక్ ముజఫర్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి వార్డులో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి వీధిలో ఉన్న సమస్యలను తెలుసుకొని అలాగే సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్న ఆనకట్ట లో త్రాగునీరు తక్కువగా ఉందని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి చొరవేయడం జరిగింది. అధికారులు స్పందించి కేసు కెనాల్ నుంచి వచ్చిన నీరుతో ఆనకట్టలు నింపడం జరిగింది అలాగే హై స్కూల్ దగ్గర మెట్ట నుండి రుద్రవరం కి వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికే కుంటాల చెరువుగా మారుతుందని కూటమి ప్రభుత్వం వచ్చి కూడా మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ సమస్యను ఇంతవరకు పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేస్తూ ప్రతి అవ్వ ప్రతి తాత, ప్రతి అక్క ప్రతి చెల్లెమ్మ దగ్గరికి వెళ్లి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించమని కోరుతున్నాడు వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా నాయక్ ముజఫర్ హుస్సేన్ ను సర్పంచ్ గా గెలిపిస్తే సిరివెళ్ల మండల లో పలు అభివృద్ధి పనులు చేస్తానని ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తనకు తెలియజేయాలని మీ సమస్యను పరిష్కరిస్తానని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని సర్పంచ్ గా పోటీ చేసిన నాయక ముజఫర్ హుస్సేన్ తెలియజేశాడు.ఈఈ ప్రచారణ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు వీర అభిమానులు తదితరులు భారీగా ప్రచారాన్ని విజయవంతం చేశారు

కోవెలకుంట్ల పట్టణం 12వ వార్డు అభ్యర్థిగా కొంక సుబ్బయ్య



కోవెలకుంట్ల:నవంబర్=20 ప్రజాజ్యోతి మన కోవెలకుంట్ల పట్టణ యందు 12వ వార్డు అభ్యర్థిగా కొంక సుబ్బయ్య అన్న ఈరోజు నామినేషన్ వేసినాడు మంచికి మారుపేరు మానవతా స్వభావం కలవాడు అభివృద్ధి అభివృద్ధి బాటలో ఉత్సాహంగా ప్రజలకు సేవ చేస్తాడు 12వ వార్డు ఏ సమస్యలు వచ్చినా ముందుండి నడిపిస్తాడు మంచి యువకుడు మంచి వ్యక్తి ఆయనను 12వ వార్డు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నాం

డోన్ఎంపీపీ, ఎంపీటీసీ ప్రమాణ స్వీకారంలో కోట్ల





డోన్ ప్రజా జ్యోతి నవంబర్ 19 నంద్యాల జిల్లా డోన్ మండలంలోని ఎండిఓ ఆఫీస్ నందు గురువారం ఎంపీటీసీ ,ఎంపీపీ ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో 18 మంది ఎంపీటీసీలు ప్రమాణ స్వీకారం చేశారు, తర్వాత ఉప్పర రామాంజనేయులు ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేశారు, జిల్లా ఉపాధ్యక్షులు సలింద్ర శ్రీనివాసులు భార్య వెంకట నాయన పల్లె సలిందరలక్ష్మీపార్వతి వైస్ ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేశారు, ఇరువురిని ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అని అధికారులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మండలాధ్యక్షుడు ,మండల ఉపాధ్యక్షురాలుని ఎంపీటీసీలను, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అభినందించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, రోడ్లు, వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేయాలని దిశా నిర్దేశం చేశారు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని తెలిపారు, అధికారులతో సమన్వయం చేస్తూ మండలాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తెలిపారు,



విద్యార్థ్ లు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ, ఉపాధి పొందాలి

ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సు (ఏఐ) సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం



గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి): శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్ కే పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), గుంతకల్లులో పి ఏం ఉష పథకం జి ఐ ఇ ఐ కింద సాఫ్ట్ కాంపోనెంట్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కృత్రిమ మేధస్సు సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమంశీ శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్య త రోజురోజుకూ పెరుగుతోం దని, విద్యార్థులు ఏ ఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించి తమ నైపుణ్యా లను అభివృద్ధి చేసుకోవా లని సూచించారు. విద్యార్థ్ లు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు పి ఏం ఉష కోఆర్డినేటర్ ఎ. రవిశంకర్ శర్మ మాట్లాడు తూ పి ఏం ఉష పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్యాభి వృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల ని తెలిపారు. ఏ ఐ పరిజ్ఞానం విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సర్టిఫికెట్ కోర్సును యాక్సిస్ పాయింట్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వారి సహకారంతో నిర్వహిం చారు. సంస్థ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆర్. శరణ్ కుమార్ విద్యార్థులకు కృత్రిమ మేధస్సుకు సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణ అందిం చారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ బి. వాణిశ్రీ సమన్వయంతో నిర్వహించారు. చివరిగా కోర్సులో శిక్షణ పొందిన విద్యార్థులకు అభినందన లు తెలియజేస్తూ సర్టిఫికెట్ల ను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ ఎం. వెంకటేశ్వర బాబు, కామర్స్ అధ్యాపకులు ఎన్.ఎ. అల్తాఫ్, మీడియా కోఆర్డినేటర్ కె. రాజశేఖర్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శివాల పల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విశిష్ట చరిత్ర

పెండ్లిమర్రి వేయి నూతల కోన శ్రీ చెంచులక్ష్మి లక్ష్మీ నరసింహ స్వామి కి అనుసంధానం





చెన్నూరు , నవంబర్ ,20, చెన్నూరు మండలం శివాల పల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి(ఉరుకుంద ఈరన్న స్వామి) ఆలయానికి విశిష్ట చరిత్ర ఉంది, ఇక్కడున్న వీరభద్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పెండ్లిమర్రి మండలం చర్లపల్లి గ్రామ సమీపంలో శేషాచలం అటవీ ప్రాంతంలో వెయ్యినూతల కోనలో వెలసిన శ్రీ చెంచులక్ష్మి నరసింహస్వామి ఆలయానికి అనుసంధానం కలిగి ఉంది, వేయి నూతల కోన నుంచి ప్రవహించే జలపాతం దిగువనున్న చర్ల పల్లె గ్రామం దగ్గర ఉన్న జింకల వంక నదిలో కలుస్తూ పెండ్లిమర్రి దాసరపల్లి రేపల్లి పాత సంఘటపల్లి ఎగువపల్లి మమ్ము సిద్దు పల్లి వల్లూరు మండలం అంబవరం నలుపు రెడ్డి పల్లి గో టూరు చెన్నూరు మండలం శివాల పల్లి గ్రామం ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి సమీపం నుంచి ప్రవహిస్తూ శివాల పల్లి ప్రముఖ పుణ్యక్షేత్రం పురాతన శ్రీ కాశీ విశ్వనాథ ఆలయం పక్క నుంచి ప్రవహిస్తూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో ప్రవహిస్తున్న పంచ నదుల కలయిక పెన్నా నదిలో జింకల వంక నది కలుస్తుంది, వర్షాకాలంలో శేషాచలం అటవీ ప్రాంతంలో వెలసిన వేయి నూతల కోన వచ్చే వర్షపు నీటి ఉధృతికి జింకల వంక నది ఊతృతంగా ప్రవహిస్తూ పెన్నా నదిలో కలుస్తుంది, జింకల వంక నది ఉధృతికి శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహం ప్రవాహానికి కొట్టుకు వచ్చిందని అలా వచ్చిన శివాల పల్లె గ్రామం పక్కన జింకల వంకలో పూడికతో నిండిపోయి ఉండగా జింకల వంక ఆధునీకరణ చేస్తున్న సమయంలో విగ్రహం బయటపడిందని శివాల పల్లె గ్రామానికి చెందిన పలువురు పెద్దలు తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు, అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు కొందరు వంకలో ఉన్న శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహస్వామి విగ్రహాన్ని రోడ్డు పక్కకు చేర్చారు, స్వామికి చిన్న పందిరి మాదిరి ఏర్పాటుచేసి పూజలు చేసేవారు, శివాల్ పల్లె గ్రామానికి చెందిన పొట్టి పా టి ప్రతాప్ రెడ్డి శ్రీ వీరభద్ర లక్ష్మి నరసింహ స్వామి భక్తుడు వ్యవసాయ పనులు నిర్వహించుకుంటూ ఉంటున్న ప్రతాప్ రెడ్డి తరచూ కర్నూలు జిల్లా ఆదోని సమీపంలో తుంగభద్ర నది ప్రక్కన ఉన్న ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి(ఉరుకుంద ఈరన్న స్వామి) ని దర్శించుకునేవారు, ఉరుకుంద ఈరన్న స్వామికి భక్తుడయ్యాడు, చాపాడు సమీపంలో కుందూ నది ప్రక్కన అల్లాడుపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ వీరభద్రుడు స్వామి కి ప్రతాప్ రెడ్డి పరమ భక్తుడు గా నిలిచారు, శివాలపల్లె జింకల వంక ప్రక్కన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి పూజలు చేస్తూ ఉండేవాడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి(ఉరుకుంద ఈరన్న స్వామి) కలలో కనిపించి దేవాలయం నిర్మించమని ఆలయం పూర్తిగా రాతి గోడతో నిర్మించాలని తెలిపారని ప్రతాప్ రెడ్డి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు, 30 లక్షల ఖర్చుతో ఆలయాన్ని నిర్మించేందుకు 20 23 సంవత్సరంలో సొంత నిధులు వెచ్చించి ఆలయాన్ని మొదలుపెట్టారు, ఆలయంలో పూర్తిగా రాతి గోడతో నిర్మించి గోపురం కూడా రాతి గోడతో పూర్తి చేశారు, ఆలయానికి ఎదురుగా ఎత్తయిన రాతి ధ్వజస్తంభాన్ని కూడా ఏర్పాటు చేశారు, ఆలయంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు ఆలయ నిర్మాణానికి విగ్రహాలకు పూర్తి చేసేందుకు ఆర్లగడ్డ నుంచి శిల్పులు పిలిపించి ఆలయాన్ని పూర్తి చేశారు, 13-14-8-2025 సంవత్సరంలో ఆలయం పూర్తి చేసుకొని రెండు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట వేద పండితులతో మహోత్సవాలు నిర్వహించారు, అప్పటినుంచి ప్రతి అమావాస్య పౌర్ణమి తోపాటు కార్తీక మాసం శ్రావణమాసం మాఘమాసం పండుగలకు పూజలు అదేవిధంగా ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేశారు, ఆలయం ప్రధాన అర్చకులు కిరణ్ కుమార్ శర్మ చేతుల మీదుగా ప్రతి అమావాస్యకు అభిషేక పూజలు దాతలు సాయంతో నిర్వహిస్తూ వస్తున్నారు, మూడు రోజులపాటు కలశాలతో పూజలు హోమాలు ఆలయ వ్యవస్థాపకులు పొట్టిపాటి ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు భక్తులు సహాయంతో నిర్వహించారు, ప్రతి సోమవారం గురువారం ప్రతి నెల అమావాస్య రోజులు శ్రీ స్వామివారికి అత్యంత ప్రీతి పాత్ర మైనవి, భక్తులు 9 వారాలు.9 ప్రదర్శనలు ఆలయం చుట్టూ చేసి స్వామివారి దర్శించిన వారికి కోరికలు నెరవేరుతాయి అని సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం, ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు ముందుకు వచ్చి ముందు భాగంలో మంట మండపం చుట్టూ కళ్యాణం ఏర్పాటు చేశారు , ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసినందుకుఆలయం ముందు భాగంలో స్లాబ్ పనులు. నవగ్రహాల మంటపం. గోశాల, ఆలయం చుట్టూ భక్తులు ప్రదర్శన చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు వంటగది నిర్మించవలసి ఉంది, ఇందుకోసం భక్తులు విరాళాల రూపంలో ఆలయ అభివృద్ధికి తోడ్పడవలసిన అవసరం భక్తులపై ఉంది,

సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని ఆశీర్వదించండి

టిడిపి బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థిగా జక్కుల ప్రసాద్



ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి నవంబర్ 20 ప్యాపిలి మండలం కలచట్ల గ్రామంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్న జక్కుల ప్రసాద్ గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ రాజకీయ నేపథ్య కుటుంబం, విలువలతో కూడిన రాజకీయ వారసత్వాన్ని పంచుకున్న నాయకుడిగా గ్రామంలోని సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తినని సమస్యలను సమూలంగా పరిష్కరించే ప్రయత్నం చేయగల సత్తా ఉందని గ్రామ ప్రజలంతా తనను ఆశీర్వదించాలని స్థానిక డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి సహకారంతో సర్పంచ్ బరిలోకి దిగుతున్న నన్ను కీ శే కలచట్ల వెంకటేష్ సేవా దృక్పథ వారసుడిగా కూటమి బలపరిచిన కలచట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి జక్కుల ప్రసాద్ ను ఆదరించాలని, మీ మధ్యనే ఉండి అందరిలో ఒకడిగా అందరి మన్ననలు పొందిన తమ కుటుంబ నేపథ్యాన్ని గుర్తుంచుకుని మీ ఇంటి బిడ్డగా నన్ను కలచెట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా అఖండ మెజారిటీతో గెలిపిస్తారని కోరుచున్నానని అన్నారు. గతంలో తాను గ్రామంలో వాడ వాడలా పర్యటించి పలు సేవా కార్యక్రమాలు చేశానని గ్రామంలోని సమస్యలను సమగ్రంగా విశ్లేషించి పరిష్కరించగలననే నమ్మకంతో మీ ముందుకు వస్తున్నానంటూ, విజ్ఞత గల ఓటర్లంతా బాగా ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. గ్రామ సమస్యలపై దాదాపు 30 సంవత్సరాలు పైబడి సేవలు చేస్తున్నామని అయినా కొన్ని సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన చెందుతూ సమస్యల పరిష్కారానికి ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలనే సంకల్పంతో తాను సర్పంచ్ గా పోటీ చేస్తున్నానన్నారు. ప్రజలంతా తనను ఆదరించి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఒక్క మహిళతో ఇరు పార్టీలకు వణుకు!

కుక్కునూరు,నవంబర్ 20 : కుక్కునూరు పంచాయతీలో ఏకగ్రీవం అయిపోయిందని,అంతా సెట్ అయిపోయిందని ఇరు పార్టీల నాయకులు సంబరపడుతున్న వేళ,ఒక్క మహిళ నామినేషన్ అందరి గుండెల్లో దడదడ పుట్టిస్తోంది.

రెండు పార్టీలు...ఒక ఒప్పందం

కుక్కునూరు పంచాయతీలో వార్డులు,ఉప సర్పంచ్ పదవులను రెండు రాజకీయ పార్టీలు తమలో తాము పంచుకున్నాయి. నువ్వు ఈ వార్డు తీసుకో,నేను ఈ వార్డు తీసుకుంటా.ఉప సర్పంచ్ నీ వాడు, సర్పంచ్ మా వాడు అంటూ పక్కా లెక్కలతో ఏకగ్రీవానికి స్కెచ్ వేశారు.అంతా వారి లెక్క ప్రకారమే జరిగితే ఏకగ్రీవం అయిపోయేది. కానీ అక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది.

డీల్ ను తలకిందులు చేసిన మహిళ

కానీ ఆ డీల్ ను తలకిందులు చేస్తూ ఓ మహిళ దూసుకొచ్చింది. ధైర్యంగా నామినేషన్ వేసేసింది.స్క్రూటినీ వరకు అందరి కళ్ళ ముందే ఉన్న ఆ మహిళ, ఉపసంహరణ టైంకి మాత్రం కనిపించకుండా పోయింది.ఫోన్ చేస్తే నో రెస్పాన్స్.ఎక్కడ వెతికినా దొరకడం లేదు.ఫోన్లు చేస్తే స్విచ్ ఆఫ్,ఇంటికి వెళితే తాళం.ఎక్కడ వెతికినా ఆచూకీ లేదు.దీంతో నాయకుల్లో వణుకు మొదలైంది. ఎందుకంటే ఆ మహిళ నామినేషన్ ఉపసంహరించుకుంటేనే ఏకగ్రీవానికి తలుపులు తెరుచుకుంటాయి.ఆమె ఉపసంహరించుకోకపోతే కుక్కునూరులో పోటీ తప్పదు. ఎన్నిక జరగాల్సిందే!

నాయకుల్లో ఉత్కంఠ

ఆ మహిళ ఏం చేస్తుంది? ఉపసంహరిస్తుందా? లేక పోటీలో నిలబడుతుందా?అన్నదే ఇప్పుడు కుక్కునూరులో హాట్ టాపిక్.నాయకులు ఒకరికొకరు ఫోన్లు చేసుకుంటున్నారు. ఆమె ఎక్కడుంది?ఎవరితో మాట్లాడుతోంది?ఎవరైనా ఆమెను వెనక నుంచి నడిపిస్తున్నారా? అని ఆరా తీస్తున్నారు.గ్రామంలో మాత్రం జనం ఒకటే మాట అంటున్నారు." ఆమె ఒక్కతే చాలు, ఇద్దరు పార్టీల ఒప్పందాన్ని కూల్చడానికి.ఆమె నిలబడితేనే ప్రజాస్వామ్యం నిలబడుతుందని. ఇప్పుడు కుక్కునూరు మొత్తం ఆ మహిళ వైపే చూస్తోంది.స్క్రూటినీ వరకు వేచి చూసిన నాయకులు, ఇప్పుడు ఉపసంహరణ గడువు వరకు వేచి చూడాల్సిన పరిస్థితి.ఆమె వస్తే ఏకగ్రీవం.ఆమె రాకపోతే ఎన్నిక.కుక్కునూరు పంచాయతీ చరిత్రలో ఇంత ఉత్కంఠ ఎప్పుడూ లేదని గ్రామస్తులు చెప్పుకుంటున్నారు.

అంగన్వాడి కేంద్రాలలో చిన్నబోయిన కోడి గుడ్డు... చిన్నారులకు పోషకాలు అందేనా..?

సరఫరాదారులపై నియంత్రణ లేక ఈ అక్రమ నాసిరకం గుడ్లతో

చిన్నారుల పౌష్టికాహార సరఫరాకు తూట్లు



గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి): గుంతకల్లు లో అంగనవాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న చిన్న సైజు కోడిగుడ్లపై ఆరోపణలు వెలువెత్తు న్నాయి. ప్రభుత్వం కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్న కోడి గుడ్లు చిన్నబోయింది. బాలింతలు, పసికందులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న కోడి గుడ్లు చిన్న సైజులో దర్శనమిస్తున్నా యి. అంగన్వాడీలో ఇచ్చే ఒక్కో కోడిగుడ్డు 40 గ్రామాలకు లోపల ఉంటుంది. ఈ గుడ్డు చిన్నారుల అరచేతిలో గుడ్లు పడుతున్నాయంటే వాటి సైజు ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. బహిరంగ మార్కెట్లో అమ్మే కోడిగుడ్డు 55 గ్రాములు నుంచి 60 గ్రాముల వరకు ఉంటుందని అంగన్వాడి కేంద్రాలలో ఈ చిన్న సైజు గుడ్లు ఏమిటని తల్లిదండ్రు లు, బాలింతలు అంగన్వాడి సిబ్బందిని అడిగితే కాంట్రాక్టర్ అలాగే వేశారని చెబుతున్నారు. గుంతకల్లు మండలంలో అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న చిన్న సైజు గుడ్డును బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తూ తప్పని పరిస్థితుల్లో తీసుకెళ్తున్నా మని, ఈ సరఫరా పై ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేక తక్కువ పరిమాణం కలిగిన గుడ్లు సరఫరా చేస్తూ కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతు న్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి కోడిగుడ్లు సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

గ్రామ అభివృద్ధికి అండగా నిలవండి షేక్ సునీహ గెలుపు కోసం పోరుమామిళ్లలో నల్లేరు విశ్వనాథ రెడ్డి ప్రచార హోరు!





పోరుమామిళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మేజర్ గ్రా మ పంచాయతీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది. సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి షేక్ సునీహ గారి గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు క్షేత్రస్థాయిలో ప్రచా రాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పట్ట ణంలోని బెస్తవీధిలో విస్తృ తంగా పర్యటించి స్థానికుల తో మమేకమయ్యారు.

ప్రజల మధ్యే నాయకుడు.. సమస్యల పరిష్కారమే అజెండా:

సాధారణ ప్రచారానికి భిన్నంగా, నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వారి స్థానిక సమస్యలను, అభిప్రాయాలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పోరుమామిళ్ల సమగ్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. అభివృద్ధి పథంలో పంచాయతీని ముందుకు తీసుకెళ్లే సత్తా ఉన్న శ్రీమతి షేక్ సునీహ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వీధులన్నీ జనసంద్రం.. శ్రేణుల్లో నూతనోత్సాహం:

నల్లేరు విశ్వనాథ రెడ్డి గారి రాకతో బెస్తవీధిలో సందడి వాతావరణం నెలకొంది. అడుగడుగునా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలకగా, వైఎస్సార్సీపీ శ్రేణులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. "ప్రజల ఆశీర్వాదమే బలం.. అభివృద్ధి పథమే లక్ష్యం" అన్న నినాదంతో సాగిన ఈ ప్రచార యాత్ర స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని సునీహ గారి విజయానికి కృషి చేస్తామని ప్రతినబూనారు.

తాడివలస సర్పంచ్ అభ్యర్థిగా తమ్మినేని మణెమ్మ నామినేషన్

- గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం
- గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ప్రజలకు మరింత చేరువగా సేవలందించాలనే సంకల్పం
- మరోసారి అవకాశం కల్పించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి





పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా తాడివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తమ్మినేని మణెమ్మ ఎన్నికల నామినేషన్ కేంద్రంలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో మరోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టిన ఆమె, గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచారు.

అనుభవంతో అభివృద్ధికి బాటలు..

గతంలో తాడివలస గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన మణెమ్మ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సేవలందించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తిస్తూ, పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేశారు. సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో గ్రామంలోని పరిస్థితులు, ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలపై ఆమెకు అవగాహన ఉంది. ఈ అనుభవాన్ని మరోసారి గ్రామాభివృద్ధికి వినియోగించాలనే ఉద్దేశంతో ఎన్నికల బరిలోకి దిగారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం..

గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు అవసరమైన వసతుల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం, పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలనే ఆకాంక్షతో మరోసారి ప్రజల మద్దతు కోరుతున్నారు.

సేవలను గుర్తించి ఆశీర్వదించండి..

గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో అందించిన సేవలను గుర్తించి, గ్రామ అభివృద్ధికి మరింతగా కృషి చేసేందుకు తనకు మరో అవకాశం కల్పించాలని తాడివలస గ్రామ ప్రజలను మణెమ్మ కోరారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తాననే నమ్మకంతో ఆమె ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు

ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి హంస భారతి

- నాగవంశీయుల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్
- సేవా కార్యక్రమాల నేపథ్యంతో పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా రాజకీయ అరంగేట్రం
- కుల పెద్దలు , మహిళలు , యువకులతో భారీ ర్యాలీ
- అక్కమాంబ పేరంటాలు ఆశీస్సులతో నామినేషన్ దాఖలు
- గ్రామాభివృద్ధి ఆశయంతో సర్పంచ్ ఎన్నికల పోటీలోకి
- భారీ జనసందోహం మధ్య నామినేషన్ కేంద్రానికి చేరుకున్న హంస భారతి





పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ,గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలోకి నాగవంశ కులానికి చెందిన హంసభారతి దిగారు. ఈ మేరకు శుక్రవారం ఆమె సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నాగవంశ కుల పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆమెకు మద్దతు తెలపడంతో పొందూరులో రాజకీయ సందడి నెలకొంది. నామినేషన్ కార్యక్రమానికి ముందు గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ అక్కమాంబ పేరంటాలమ్మ ఆలయంలో హంసభారతి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం నాగవంశ కుల పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి బయలుదేరారు. కనకల వీధి నుంచి ప్రారంభమైన ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఉత్సాహభరితంగా సాగింది. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. హంసభారతి భర్త హంసభాబి కుటుంబానికి పొందూరులో సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన తన తండ్రి హంస అప్పలాయుడు పేరుతో ఏర్పాటు చేసిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో గ్రామంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలతో ఉన్న అనుబంధం, కుటుంబానికి ఉన్న సామాజిక గుర్తింపు నేపథ్యంలో హంసభారతి సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మీ రిచ్చిన సహకారం మీరు చూపిన ఆదరణ ఎన్ని జన్మలెత్తి నా మీరుణం తీర్చుకోలేను!..

మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా!..

జడ్పీ.టి.సి,గొంది చంద్రయ్య...

వరరామచంద్రాపురం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి) తన విజయంలో కూటమి పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేనపార్టీ, మరియు కమ్యూనిస్టు పార్టీ, సి.పి.ఎం, కృషి నాయకుల కార్యకర్తలు సహకారం, ప్రజల ఆదరణ ఎంతో కీలకమని, తాజా ఎం.పి.పి, గొంది చంద్రయ్య, పేర్కొన్నారు. శుక్రవారం మాజీ జడ్పీ. టి.సి, వాళ్ళ రంగారెడ్డి, స్వగృహంలో, సీనియర్నాయకులు, ఆధ్వర్యంలో కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో, ప్రచారంలో తనకు అండగా నిలిచి, ప్రచారంలో పాల్గొని నావిజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ, పేరు, పేరున, ధన్యవాదాలు తెలుపుతున్నానని స్పష్టంగా వివరించారు. నావిజయంలో నావెంటనడిచిన ప్రతీఒక్కరికీ కృతజ్ఞడినని, మీ అందరి సహాకారం, ఆశీస్సులు ఆధారణే నావిజయానికి బలమని, ప్రజలు కార్యకర్తలు, నా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకిత మౌతానని సూచించారు.









మంత్రి సతీమణి నామినేషన్లకు రెడ్ కార్పెట్ పరిచిన పోలీసులు

బనగానపల్లె:నవంబర్=20





ప్రజాజ్యోతి బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వైఎస్సార్సీపీ అభ్యర్థి అబ్దుల్ ఫైజ్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి పోలీసులు అడ్డు పడ్డరు అబ్దుల్ ఫైజ్ నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావడానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెళ్తుండగా వారి స్వగృహం వద్ద అడ్డుకున్న పోలీసులు.

అడుగడుగున ఆంక్షలు విధించిన పోలీసులు.

మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి భార్య నామినేషన్ కు మాత్రం రెడ్ కార్పెట్ పరిచిన పోలీసులు, అధికారులు. వైఎస్సార్ సిపి నేతలను అడ్డుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కాటసాని రామిరెడ్డి మీడియా ను సైతం ఆంక్షలు విధించిన పోలీసులు తాము చేసిన అభివృద్ధే తమ అభ్యర్థులను గెలిపిస్తాయి 23 కోట్ల రూపాయలతో 100 పడకల ఆసుపత్రిని నిర్మించిన ఘనత వైఎస్సార్సీపీ పార్టీదేఅన్నారు పోటీలో ఎవరున్నా మాకు ప్రజలు మద్దతు ఇస్తారు కాటసాని ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అబ్దుల్ ఖైర్,తదితరులు పాల్గొన్నారు

నామినేషన్ దాఖలు చేసిన మేకల కృష్ణవేణి





ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పామిడి పట్టణంలో పంచాయతీ ఎన్నికల్లో జరుగుతున్నందున కూటమి పార్టీ తరఫున అన్ని రకాల ఆలోచన చేసి యువ నాయకుడు గుమ్మనూరు. జయరాం తనయుడు. గుత్తి. పామిడి. ఇన్చార్జి ఈశ్వర్ కూటమి ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆదరిస్తూ ఉన్నందున మరోసారి కుటుంబ ప్రభుత్వానికి పెద్ద పీట వేశారు అందులో భాగంగానే పామిడి పట్టణం 19వ వార్డు జనసేన పార్టీ తరఫున మేకల కృష్ణవేణి నామినేషన్ దాఖలు చేశారు అనంతరం జనసేన పార్టీ నాయకులు కూటమి నాయకులు. మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పనిచేసిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఉద్దేశంతోనే జనసేన పార్టీని గుర్తించి టికెట్ కేటాయించారు ఏది ఏమైనా పామిడి పట్టణంలో జనసేన పార్టీ అభ్యర్థులకు రావడం గుమ్మనూరు ఈశ్వర్ మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ మణికంఠ వీరి కృషితో అందరికీ న్యాయం జరిగిందని హర్షం.వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బి మోహన్ కృష్ణ బూత్ ఇంచార్జ్ రాజు జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము కత్తిమల సుబ్బు షేక్షావలి జమీర్ ఖాజా కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పామిడి మండలం నెమ్మలపల్లి గ్రామానికి రాజకీయ బిక్షపెట్టండి



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పంచాయతీ ఏర్పాటు నుండి వార్డు మెంబర్లు, ఎంపీటీసీ పదవులు తప్పా సర్పంచ్ కానీ జడ్పిటిసి కానీ ఎటువంటి పదవులకు నోచుకోని, అభివృద్ధి కనుచూపు మేరలో కానరాని నేమలిపల్లి. గ్రామానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డ పార్వతమ్మ ను గెలిపించి రాజకీయ భిక్ష పెట్టాలని గ్రామపంచాయతీ ఓటర్లను కోరారు. ఇదివరకు వంక రాజు కాలువ వ్యక్తులకే పంచాయతీ సర్పంచ్ పదవిని కట్టబెట్టారని అయితే పలు అభివృద్ధి పనులు కుంటుబడ్డాయనే విషయాన్ని గుర్తు చేశారు. అలా కాకుండా నేమ్మలపల్లి అభ్యర్థి పార్వతమ్మ ను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని హామీ ఇచ్చారు. నిస్వార్థ సేవతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వయసు రిత్యా 50 సంవత్సరాలకు పైబడిన అభ్యర్థి కావడం వల్ల ప్రజా సేవలో ముందుండి నిస్వార్థంగా అభివృద్ధికి దోహదపడతామని తెలిపారు.

దేవ బెట్ట సర్పంచ్ అభ్యర్థిగా నడిమిగేరి పద్మావతమ్మ నామినేషన్



ఎమ్మిగనూరు, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని దేవ బెట్ట గ్రామ పంచాయతీ వైఎస్సార్సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ దివంగత వెంకట్రామిరెడ్డి సతీమణి నడిమిగేరి పద్మావత మ్మ శుక్రవారం గ్రామ సచివాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. తన భర్త వెంకట్రామిరెడ్డి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, ఆయన అకాల మరణం తనకు తీరని లోటని పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే భర్త ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో సమగ్ర సస్యరక్షణపై రెండు రోజుల రైతు శిక్షణా కార్యక్రమం ప్రారంభం



ఎమ్మిగనూరు, నవంబర్ 20(ప్రజా జ్యోతి): కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి మరియు కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల రైతు శిక్షణా కార్యక్రమాన్ని ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మినూరు, ఆదోని మరియు ఆలూరు మండలాలకు చెందిన రైతులకు మిరప, వరి, వేరుశెనగ మరియు కంది పంటల్లో సమగ్ర సస్యరక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ శ్రీమతి సుజాతమ్మ, కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ అనిల్ కుమార్, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ మనో మరియు ఎమ్మిగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ ఎస్.కె.ఎం.డి. ఖాద్రి పాల్గొన్నారు.

వరి పంటలో సమగ్ర సస్యరక్షణ:

వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ శ్రీమతి సుజాతమ్మ మాట్లాడుతూ ప్రస్తుత వరి పంటలో ఆశించే గిల్లికోడు, కాండం తొలుచు పురుగు, సుడిదోమ వంటి పురుగులు మరియు అగ్గి తెగులు, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు, పాము పొడ తెగులు వంటి ప్రధాన సమస్యల నివారణకు చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పొలంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల వెడల్పుతో ఖాళీ బాటలు ఏర్పాటు చేసుకోవాలని, నారు కొనలను తుంచి నాటుకోవాలని సూచించారు. ప్రస్తుత రబీ సీజన్‌లో తక్కువ నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా కొర్ర, జొన్న, మినుము, పెసర, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేసుకోవడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు, అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. అలాగే కంది పంటలో కాయ తొలుచు పురుగు మరియు కాయ ఈగ నివారణకు ఎకరానికి ఆరు చొప్పున లింగాకర్షక బుట్టలను పొలంలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మిరప పంటలో సమగ్ర సస్యరక్షణ:

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప పంటలో మొక్కకుళ్లు, కాండం కుళ్లు మరియు కాయకుళ్లు తెగుళ్లు అధికంగా ఆశించే అవకాశం ఉందని తెలిపారు. వీటి నివారణకు 20 కిలోల సేంద్రియ ఎరువులో 2 కిలోల ట్రైకోడెర్మా మరియు 2 కిలోల సూడోమోనాస్ కలిపి మొక్కల మొదళ్ల వద్ద వేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నల్ల తామర పురుగు, తామర పురుగు మరియు తెల్లదోమ ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నివారణ చర్యల్లో భాగంగా 10,000 పీపీఎం వేపనూనెను లీటరు నీటికి 1 మి.లీ. లేదా 15,000 పీపీఎం వేపనూనెను లీటరు నీటికి 5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలని వివరించారు. రసాయనిక పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి జీవ నియంత్రణ పద్ధతుల్లో భాగంగా బవేరియా బాసియానా మరియు లెకానిసిలియం లెకానీ వంటి జీవ శిలీంధ్రాలను లీటరు నీటికి 5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

పురుగుమందుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ఎమ్మిగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ ఎస్.కె.ఎం.డి. ఖాద్రి మాట్లాడుతూ రైతులు పురుగుమందులను పిచికారీ చేసే సమయంలో ఒకటి కంటే ఎక్కువ మందులను విచక్షణారహితంగా కలిపి వినియోగించరాదని సూచించారు. పురుగుమందులపై ఉన్న లేబుల్ సూచనలను తప్పనిసరిగా చదివి, సిఫార్సు చేసిన మోతాదులోనే వినియోగించాలని తెలిపారు. అనవసరంగా మందులను అధికంగా వినియోగించడం వల్ల పంటల సహజ నిరోధక శక్తి తగ్గడంతో పాటు పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని వివరించారు.

ఇతర అంశాలు:

ఈ కార్యక్రమంలో విస్తరణ వ్యవసాయ శాస్త్రవేత్త టి.సి. శివదాసన రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రాముఖ్యత, వాటి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు పశువైద్య నిపుణులు డా. ఎం.వి. నిరంజన్ రెడ్డి చలికాలంలో పశువులకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ శివశంకర్ మరియు వివిధ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి అనుభవంతో మరోసారి ప్రజాక్షేత్రంలోకి రేగడి లక్ష్మి

- గతంలో సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి కృషి.. చేసిన పనులే తనకు గుర్తింపు
- మరోసారి అవకాశం కల్పిస్తే మరింత బాధ్యతతో సేవలందిస్తానని వెల్లడి
- సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేత



పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలోకి గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం కలిగిన రేగిడి లక్ష్మి దిగారు. గ్రామ అభివృద్ధిపై తనకున్న అవగాహన, గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవాన్ని నమ్ముకుని మరోసారి ప్రజల ముందుకు వచ్చారు. ఈ మేరకు శుక్రవారం పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. గతంలో పొందూరు గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు అవసరమైన పౌర సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసినట్లు వివరించారు. సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం గ్రామంలోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన కల్పించిందని, గ్రామానికి ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. గతంలో తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు అందించిన సేవలను గ్రామస్తులు గుర్తించాలని కోరారు. రాజకీయాల కంటే ప్రజాసేవకే ప్రాధాన్యతనిస్తూ మరోసారి ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో మరోసారి అవకాశం కల్పిస్తే పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా పనిచేస్తానని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని పేర్కొన్నారు.

తోలాపి సర్పంచ్ అభ్యర్థిగా పప్పల వనజాక్షి నామినేషన్

- గతంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడిగా రమేష్ కుమార్ రాజకీయ అనుభవం
- ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలోకి
- సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు..

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :పొందూరు మండలం తోలాపి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పప్పల వనజాక్షి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తన భర్త పప్పల రమేష్ కుమార్, గ్రామస్తులు, వార్డు అభ్యర్థులు, మద్దతుదారులతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ఆమె ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. గ్రామ ప్రజల మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగుతున్న ఆమెకు కుటుంబ రాజకీయ నేపథ్యం, భర్తకు ఉన్న రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న సత్సంబంధాలు ప్రధాన బలంగా నిలుస్తున్నాయి.

వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడిగా గతంలో రాజకీయ అనుభవం

పప్పల రమేష్ కుమార్ గతంలో వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో పార్టీ కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేయడం ద్వారా రాజకీయంగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయ అనుభవంతో పాటు ప్రజలతో మమేకమై పనిచేసిన నేపథ్యం ఆయన కుటుంబానికి గ్రామంలో సానుకూలతను తీసుకొచ్చింది.

సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర

రాజకీయ కార్యకలాపాలకే పరిమితం కాకుండా పప్పల రమేష్ కుమార్ కుటుంబం గతంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉన్నారు. గ్రామంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి, ప్రజలకు అండగా నిలవాలనే ఆలోచనతో కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది.

గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఈ నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పప్పల వనజాక్షిని ఎన్నికల బరిలో నిలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అందరినీ కలుపుకొని పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు

ప్రజల ఆశీస్సులతో సేవ చేసే అవకాశం కల్పించాలి



గతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి ,గ్రామంతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి తమకు ఒక అవకాశం కల్పించాలని పప్పల రమేష్ కోరారు. పప్పల వనజాక్షిని సర్పంచ్ గా గెలిపించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని తెలిపారు.

నంద్యాల జెడ్పీ వైస్ చైర్మన్ గా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ప్రమాణస్వీకారం



నంద్యాల:(సిరివెళ్ల):నవంబర్=20ప్రజాజ్యోతి శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామానికి చెందిన నంద్యాల జెడ్పీ వైస్ చైర్మన్ గా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.మండలంలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో శ్రీకాంత్ రెడ్డికి 24,487 ఓట్ల భారీ ఆఖండ మెజార్టీ రావడంతో ఈ ఘన విజయంతో మండల ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సిరివెళ్ల మండల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇంత భారీ మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు పాదాభివందనం, ఈ గెలుపు నా గెలుపు కాదు ప్రజల గెలుపు అని జిల్లా అభివృద్ధికి, మండల అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం అభిమానులు, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

పామిడి మండలం నెమ్మలపల్లి గ్రామానికి రాజకీయ బిక్షపెట్టండి



ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పంచాయతీ ఏర్పాటు నుండి వార్డు మెంబర్లు, ఎంపీటీసీ పదవులు తప్పా సర్పంచ్ కానీ జడ్పిటిసి కానీ ఎటువంటి పదవులకు నోచుకోని, అభివృద్ధి కనుచూపు మేరలో కానరాని నేమలిపల్లి. గ్రామానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డ పార్వతమ్మ ను గెలిపించి రాజకీయ భిక్ష పెట్టాలని గ్రామపంచాయతీ ఓటర్ల ను కోరారు. ఇదివరకు వంక రాజు కాలువ వ్యక్తులకే పంచాయతీ సర్పంచ్ పదవిని కట్టబెట్టారని అయితే పలు అభివృద్ధి పనులు కుంటుబడ్డాయనే విషయాన్ని గుర్తు చేశారు. అలా కాకుండా నేమ్మలపల్లి అభ్యర్థి పార్వతమ్మ ను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని హామీ ఇచ్చారు. నిస్వార్థ సేవతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వయసు రిత్యా 50 సంవత్సరాలకు పైబడిన అభ్యర్థి కావడం వల్ల ప్రజా సేవలో ముందుండి నిస్వార్థంగా అభివృద్ధికి దోహదపడతామని తెలిపారు

ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి హేయమైన చర్య

మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



దువ్వూరు, నవంబరు20 (ప్రజా జ్యోతి) పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు సమీపంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కాన్వాయ్‌పై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడిన ఘటనను శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వూరు మండల కన్వీనర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా వెళ్తున్న పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి కాన్వాయ్ పై రాళ్లు, కర్రలతో దాడి చేయడం, పెట్రోల్ బాంబులు విసిరినట్లు వస్తున్న ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందలేక దాడులు, బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సింది ప్రజల ఓట్లతోనే తప్ప, దాడులతో కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నామినేషన్ వేసే హక్కు, స్వేచ్ఛగా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు ఉందని పేర్కొన్నారు.ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, దాడికి పాల్పడిన వారిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, ప్రజల పక్షాన తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని,దాడులతో మా గొంతు నొక్కలేరు.ప్రజాస్వామ్య పోరాటాన్ని ఆపలేరు.ప్రజలే తగిన సమాధానం చెబుతారు అని ఆయన పేర్కొన్నారు.

హాలహర్వి సర్పంచ్ అభ్యర్థిగా జగన్నాథ్ రెడ్డి

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా.



నందవర, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని హాలహర్వి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జగన్నాథ్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి. జయనాగేశ్వర రెడ్డి ఆశీస్సులతో వారు సర్పంచ్ గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని సర్పంచ్ భారీ మెజారిటీ గెలిపించి కానుకగా ఇస్తానన్నారు. అలాగే గ్రామ అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బీవీ తోనే సాధ్యమని అందుకు మన గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించాలను ప్రజలను కోరారు.

ఎంపీపీలు, ఉపాధ్యక్షుల వివరాలు విడుదల

నంద్యాల జిల్లాలో 28 మండలాలకు గాను 26 మండలాల వివరాలు ఖరారు.. రెండు మండలాల్లో పెండింగ్



నంద్యాల : నవంబర్ =19ప్రజాజ్యోతి నంద్యాల జిల్లాలో మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల వివరాలు వెల్లడయ్యాయి. 2026 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన పరోక్ష ఎన్నికల్లో వివిధ మండలాల నుంచి ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షుల పేర్లతో కూడిన జాబితా విడుదలైంది. జిల్లాలో మొత్తం 28 మండల పరిషత్‌లకు గాను 26 మండలాల వివరాలు వెల్లడికాగా, పగిడ్యాల, ఉయ్యాలవాడ మండలాల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి.

మండలాల వారీగా ఎంపీపీలు, వైస్ ఎంపీపీల వివరాలు:

1. ఆత్మకూరు: ఎంపీపీ తేనే మధుబాబు, వైస్ ఎంపీపీ ఎం. రాజా ప్రతాపరెడ్డి.
2. బండి ఆత్మకూరు: ఎంపీపీ షేక్ షాహిదా, వైస్ ఎంపీపీ బిరెడ్డి లక్ష్మిరెడ్డి.
3. జూపాడుబంగ్లా: ఎంపీపీ పిక్కిలి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ మల్లెపోగు నాగన్న.
4. కొత్తపల్లె: ఎంపీపీ పెరుగు నాగలక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజమూరి పుల్లయ్య.
5. మిడ్తూరు: ఎంపీపీ విద్యాపోగుల లాజరు, వైస్ ఎంపీపీ తువ్వా లోకేశ్వరరెడ్డి.
6. నందికొట్కూరు: ఎంపీపీ మాదవరం సుశీలమ్మ, వైస్ ఎంపీపీ బి. హేమలత.
7. పగిడ్యాల: వివరాలు పెండింగ్.
8. పాములపాడు: ఎంపీపీ ఎం. పరమేశ్వరి, వైస్ ఎంపీపీ మరపురెడ్డి విజయప్రతాప్‌రెడ్డి (స్వతంత్ర).
9. వెలుగోడు: ఎంపీపీ నాగనంది లలితమ్మ, వైస్ ఎంపీపీ నల్లకాల్వ రమణారెడ్డి.
10. బనగానపల్లె: ఎంపీపీ గుండం మీనా కుమారి, వైస్ ఎంపీపీ కె. సునీర్.
11. బేతంచెర్ల: ఎంపీపీ కల్లు సుమలత, వైస్ ఎంపీపీ ఉన్నం నాగార్జున చౌదరి.
12. డోన్: ఎంపీపీ యు. రమణజనేయులు, వైస్ ఎంపీపీ ఎస్. లక్ష్మీ పార్వతమ్మ.
13. కోయిలకుంట్ల: ఎంపీపీ కర్నాటి పరమేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ జి. హుసేనమ్మ.
14. కొలిమిగుండ్ల: ఎంపీపీ వి.ఆర్. లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ మూలె రామేశ్వరరెడ్డి.15. ఓర్వకల్లు: ఎంపీపీ వై. వీణారాణి, వైస్ ఎంపీపీ ఎస్. వెంకట రమణనాయక్.
15) ఓర్వకల్లు :ఎంపీపీ వై. వీణారాణి. వైస్ ఎంపీపీ ఎస్. వెంకట రమణనాయక్.
16. ప్యాపిలి: ఎంపీపీ తమ్మినేని రాజశేఖర్ నాయుడు, వైస్ ఎంపీపీ మోపూరి సువర్ణ.
17. సంజామల: ఎంపీపీ మూరబోయిన విజయభాస్కర్, వైస్ ఎంపీపీ దాట్ల విజయలక్ష్మి.
18. ఆళ్లగడ్డ: ఎంపీపీ శీలం గీతావాణి, వైస్ ఎంపీపీ దూదేకుల అశోక్.
19. చాగలమర్రి: ఎంపీపీ యెమ్మి రెడ్డి లక్ష్మీప్రసన్న, వైస్ ఎంపీపీ ఆకుల మెహరాన్ బీ.
20. డోర్నిపాడు: ఎంపీపీ పదం సుస్మిత, వైస్ ఎంపీపీ నందగారి సరస్వతి.21. గడివేముల: ఎంపీపీ వల్లపురెడ్డి అనసూయమ్మ, వైస్ ఎంపీపీ యర్రగుంట్ల హర్షవర్ధన్.
21. గడివేముల :ఎంపీపీ వల్లపురెడ్డి అనసూయమ్మ. వైస్ ఎంపీపీ యర్రగుంట్ల హర్షవర్ధన్.
22. గోస్పాడు: ఎంపీపీ పామిరెడ్డి గారి జగదీశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కె. మక్బూల్ హుస్సేన్.
23. మహానంది: ఎంపీపీ బుద్దారెడ్డి గారి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ ఉల్లి మధుమణి.
24. నంద్యాల: ఎంపీపీ మోరారెడ్డి గారి శివలలిత, వైస్ ఎంపీపీ దేరెడ్డి బాలచంద్రారెడ్డి.
25. పాణ్యం: ఎంపీపీ మేనావత్ నారాయణమ్మ బాయి, వైస్ ఎంపీపీ మంగబోయని మదన శంకర్.
26. రుద్రవరం: ఎంపీపీ యెర్రం మౌనిక, వైస్ ఎంపీపీ గంటి మంగమ్మ.
27. శిరివెళ్ల: ఎంపీపీ మెరువ శాంతి, వైస్ ఎంపీపీ సూర లక్ష్మీదేవి.
28. ఉయ్యాలవాడ: వివరాలు పెండింగ్.విడుదలైన జాబితా ప్రకారం అత్యధిక మండలాల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు ఎంపీపీలు, వైస్ ఎంపీపీలుగా ఉండగా, కొన్ని మండలాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బాధ్యతలు చేపట్టారు. పాములపాడు మండలంలో వైస్ ఎంపీపీగా స్వతంత్ర అభ్యర్థి ఎంపికయ్యారు. పెండింగ్‌లో ఉన్న పగిడ్యాల, ఉయ్యాలవాడ మండలాల వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

గ్రామ అభివృద్ధికి అండగా నిలవండి షేక్ సునీహ గెలుపు కోసం పోరుమామిళ్లలో నల్లేరు విశ్వనాథ రెడ్డి ప్రచార హోరు!





పోరుమామిళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి)పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా మారింది. సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి షేక్ సునీహ గారి గెలుపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పట్ట ణంలోని బెస్తవీధిలో విస్తృతంగా పర్యటించి స్థానికులతో మమేకమయ్యారు.

ప్రజల మధ్యే నాయకుడు.. సమస్యల పరిష్కారమే అజెండా:

సాధారణ ప్రచారానికి భిన్నంగా, నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వారి స్థానిక సమస్యలను, అభిప్రాయాలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.“పోరుమామిళ్ల సమగ్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. అభివృద్ధి పథంలో పంచాయతీని ముందుకు తీసుకెళ్లే సత్తా ఉన్న శ్రీమతి షేక్ సునీహ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వీధులన్నీ జనసంద్రం.. శ్రేణుల్లో నూతనోత్సాహం:

నల్లేరు విశ్వనాథ రెడ్డి గారి రాకతో బెస్తవీధిలో సందడి వాతావరణం నెలకొంది. అడుగడుగు నా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలకగా, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. “ప్రజల ఆశీర్వాదమే బలం.. అభివృద్ధి పథమే లక్ష్యం” అన్న నినాదంతో సాగిన ఈ ప్రచార యాత్ర స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని సునీహ గారి విజయానికి కృషి చేస్తామని ప్రతినబూనారు.

తుమ్మిలేరు పంచాయతీ ఏకగ్రీవం!...

ఎనిమిది వార్డులు కూడా ఏకగ్రీవమే!...



వరరామచంద్రాపురం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి) మండలంలో తొలిబోణీ కొట్టిన తెలుగుదేశం పార్టీ, తుమ్మిలేరు, పంచాయతీ వాళ్ళ నాగలక్ష్మి, తెలుగుదేశం పార్టీ, సర్పంచ్ గా ఏకగ్రీవం అయ్యింది. తుమ్మిలేరు, పంచాయతీ పరిధిలోని ఎనిమిది వార్డులు కూడా ఏకగ్రీవం కావడం. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కలిగింది. ఏది ఏమైనాబోణీఅదిరింది.

భారీ జన సందోహం మధ్య కుంబలనూరు క్యాంప్ సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల ఉమాదేవి నామినేషన్!

:–ర్యాలీగా తరలివచ్చిన కూటమి శ్రేణులు,గ్రామ ప్రజలు..

ఘనంగా నామినేషన్ దాఖలు



కౌతాళం ,నవంబర్ 20 ప్రజా జ్యోతి కుంబలనూరు క్యాంప్ గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో కూటమి బలపరిచిన అభ్యర్థి ముత్యాల ఉమాదేవి అధికారికంగా అడుగుపెట్టారు.శు క్రవారం రోజున భారీ జన సందోహం మధ్య తన స్వగృహం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం కుంబలనూరు క్యాంప్ సర్పంచ్ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణుల ఉత్సాహంతో ర్యాలీ సందడిగా సాగింది. కూటమి నాయకులు, కార్యకర్తలు ఉమాదేవికి మద్దతుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ వల్లూరి సురేఖ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ వల్లూరి నాగేశ్వరరావు, సత్తిరాజు, ఆదినారాయణ, త్రిమూర్తులు, వెంకన్నబాబు,ఆది సత్యనారాయణ, జానకిరామయ్య, విజయభాస్కర్, ప్రసాద్, మధు, సిద్ధేశ్, శ్రీకాంత్,గోవిందు, సత్యసాయి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కుంబలనూరు క్యాంప్ సర్పంచ్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా ముత్యాల ఉమాదేవి నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామంలో ఎన్నికల సందడి మరింత ఊపందుకుంది.

బాలికలకు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని: జూనియర్ సివిల్ జడ్జి భార్గవి

ఏదైనా సమస్యలుంటే టీచర్లకు, తల్లిదండ్రులకు తెలియజేయాలి



గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి): చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జి ఎం. భార్గవి బాలికలకు తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని ధోనిముక్కల రోడ్డులో గల కస్తూరిబా కళాశాలను సివిల్ జడ్జి ఎం భార్గవి సందర్శించారు. అనంతరం విద్యార్థినీలతో సమావేశమై మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలు, పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానాలు, బాలికల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు. బాలికలు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే పాఠశాలలో, కళాశాలలో ఉన్న టీచర్లకు, తల్లిదండ్రులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలు, గుడ్ టచ్,బాడ్ టచ్ గురించి, వివరించి మైనర్ విద్యార్థిని లు వేధిస్తే చట్టం ఫోక్సో యాక్ట్ గురించి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు లోక్ అదాలత్ మెంబర్ బిఎస్. కృష్ణారెడ్డి, న్యాయవాదులు వి.నాగరాజు, ఎం. నాగ శేషు, తిమ్మప్ప, రమేష్, తదితరులు పాల్గొని, అనంతరం హాస్టల్ వసతులు, వంటగదిని, పిల్లలకు వడ్డిస్తున్న వంటను, అలాగే కాయగూరలను, పరిశీలించడం జరిగింది. వడ్డిస్తున్న అన్నం మెత్తగా ఉందని, ఇంకొకసారి ఇలా జరగకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ కు తెలియజే యడం జరిగింది. పిల్లలతో జడ్జి కలిసి కూర్చొని భోజనం చేశారు. కార్యక్రమం నందు, న్యాయవాదులతో పాటు, కళాశాల ప్రిన్సిపల్ ముమ్మదా బేగమ్, కోర్ట్ స్టాపు,కళాశాల సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

అందరిచూపు రేఖపల్లి పంచాయతీపైనే.. హోరాహోరీ పోరులో విజేత ఎవరో?..



వరరామచంద్రాపురం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి ప్రతినిధి) అందరిచూపురేఖపల్లి పంచాయతీ పైనే ఉంది. గత ఎన్నికల్లో, సి.పి.ఎం, తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకొని, రేఖపల్లి పంచాయతీలో విజయం సాధించింది. తర్వాత పరిణామాల్లో, అదే రేఖపల్లి, ఏం.పి.టి.సి, ఎన్నికల్లో వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ, విజయం సాధించి రేఖపల్లి అడ్డా, వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ, అడ్డాని, ప్రూఫ్ చేసుకుంది. నాటి పరిస్థితులు వేరు,ప్ర పస్తుత పరిస్థితుల్లో ఎవరిని విజయం వరిస్తుందో చూడాలి? వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిక్కాల బాలకృష్ణ (బాలు) పోటీలో ఉండే అవకాశం దాదాపు ఖారారైనట్లే, సి.పి.ఎం,పార్టీ అభ్యర్థిగా పూనెం ప్రదీప్ కుమార్, కూడా ఖచ్చితంగా పోటీలో ఉండే అవకాశాలు ఉన్నాయి.ఈఇద్దరు తలబడితే హోరాహోరీ తప్పదని సంకేతాలు కనిపిస్తున్నాయి.ఇద్దరుస్థానికులే కావడం విశేషం.

పూనెం ప్రదీప్ కుమార్!..

బాలలు బలహీనతలు!..

రేఖ పల్లి సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్, విద్యావంతుడు, గతంలో తల్లి పూనెం సరోజిని, రేఖపల్లి సర్పంచ్ గా చేసిన అభివృద్ధి, తండ్రి స్వర్గీయ పూనెం సత్యనారాయణ, సి.పి.ఎం, పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. మంచి కుటుంబ నేపథ్యం. ప్రజలను ఆకర్షించే గుణవంతుడు, గిరిజన కుటుంబంనుండి విలువలు కలిగిన, కుటుంబం, రేఖపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.ఇవి పూనెం ప్రదీప్ కుమార్,కు ఉన్న బలాలు. గుణవంతుడు, మంచి బాధ్యత కలిగిన వ్యక్తిత్వం. స్వర్గీయ పూనెం సత్యనారాయణ, మంచితనం బాగా పని చేస్తే గెలుపునల్లేరు పై నడకే,ఏది ఏమైనా హోరా హోరీగా పోరు, మంచి రసవత్తరంగా ఉందనే చెప్పాలి బలహీనత ఎస్.టి, కమ్యూనిటీ లో ఓట్లు సి.పి.ఎం, పార్టీకి, అనుకూలంగా లేకపోవడం కొద్దిగా మైనస్ కనిపిస్తున్నాయి.

చిక్కాల బాలకృష్ణ(బాలు)!..

బలాలు బలహీనతలు!..

ఈ పంచాయతీలో పార్టీపరంగా వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువే, మొన్న జరిగిన ఎం.పి. టి.సి, ఎన్నికల్లో ఎం.పి. టి.సి,ని గెలుచి సత్తాచాటింది. జడ్పీ.టి.సి, కూడా గెలిసి విజయ దుందుభి మ్రోగించింది. మంచి ఊపు మీద కార్యకర్తలు, ఓటర్లు, నాయకులు, ఉన్నారు. ఉమ్మడివరం, అన్నవరం గ్రామాలు వై. ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీకి పూర్తి అనుకూలంగా ఉన్నాయి. ఇక రేఖపల్లి విషయానికి వస్తే మూడు పార్టీలు ఫిఫ్టీ, ఫిఫ్టీ ,పంచుకొనే అవకాశాలు ఉన్నాయి. బాలుకి అన్నవరం, ఉమ్మడి వరం ,మీదే ఆశలు. రేఖపల్లిలో ఓటింగ్ మొత్తం ఏఒక్కపార్టీకి నమోదైయ్యే అవకాశాలు తక్కువే?అలాని ఓటర్, నాడిని అంచనావేసే పరిస్థితి లేదు? ఒకవేళ తెలుగుదేశం పార్టీ, సి.పి.ఎం, పార్టీ, కలిసి పోటీచేస్తే అప్పుడు పరిస్థితులు వేరేరకంగా మారే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ సమీకరణాలు వేగంగామారితే, తటస్థ ఓటింగ్ ను, ఎవరైతే రాబట్టు కోగలుగుతారో, వారు విన్నయ్యే (గెలిచే) అవకాశాలు ఉంటాయి.సర్పంచ్ అభ్యర్థి చిక్కాల బాలకృష్ణ, (బాలు) కు,సొంత ఊరిలోనే, సొంత కమ్యూనితీలోనే, కొంతతేడాగా ఉంది. అదే అతని మైనస్? ప్రస్తుతంజరిగే హోరాహోరీ పోరులోవిజేత ఎవరు? వెయిట్ సీ...

అంబేద్కర్ నగర్‌లో పర్వత ప్రసాద్, సత్యవేణికి ఘన స్వాగతం!

చీరలు పరిచి.. హారతులతో ఆహ్వానం పలికిన దళితవాడ మహిళలు



శంఖవరం, నవంబర్ 20 (ప్రజా జ్యోతిన్యూస్): శంఖవరం గ్రామంలోని అంబేద్కర్ నగర్ దళితవాడలో శుక్రవారం కూటమి సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళితవాడకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, కూటమి సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణికి స్థానిక మహిళలు చీరలు పరిచి, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి పర్వత సత్యవేణి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని అభ్యర్థించారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే కుట్రను తక్షణమే విరమించుకోవాలి

పీపీపీ విధానంలో ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి.

పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో వైద్య విద్య అందించాలి.

మెడికల్ కాలేజీలకు అవసరమైన నిధులు కేటాయించి వైద్యులు, ప్రొఫెసర్లు, సిబ్బందిని నియమించాలి

ప్రభుత్వ వైద్యం ప్రజల హక్కు -- ప్రైవేటు వ్యాపారం కాదు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్



గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి): అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని స్థానిక బి.టీ పక్కిరప్ప భవన్ నందు పత్రికా లేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ హాజరై అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ను పబ్లిక్ ప్రైవేట్ పార్టర్షిప్ (పీపీపీ) విధానంలో ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందించే ముఖ్యమైన విద్యాసంస్థలని పేర్కొన్నారు. వాటిని ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగిస్తే విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే పూర్తిస్థాయిలో నిర్వహించాలని, అవసరమైన నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న వైద్యులు, ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి, వైద్య కళాశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలని కోరారు.పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో వైద్య విద్య అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవా లని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ పట్టణ కార్యదర్శి షాహీర్ పట్టణ నాయకులు వెంకీ శ్రీనాథ్ ఎర్రిస్వామి సాయి వెంకట్ వికాస్తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

– యుటిఎఫ్ జిల్లా శాఖ డిమాండ్



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం కడప లోని యుటిఎఫ్ భవన్ నందు జిల్లా పెన్షనర్స్ ఫోరం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రభుత్వ సర్వీసులో పనిచేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత పాలకులపై ఉన్నదని పేర్కొన్నారు. అయితే పాలకవర్గాలు ఆ బాధ్యతను విస్మరిస్తున్నాయని విమర్శించారు సుదీర్ఘకాలం దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి, ప్రజలకు సర్వీసును అందించిన పెన్షనర్స్ నిరాధారణకు గురికావడం మంచి పరిణామం కాదన్నారు. 30 ఏళ్లకు సర్వీసును అందించి, సొంత ఇల్లు కూడా లేకుండా పదవీ విరమణ పొందుతున్నారన్నారు. పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించిన హెల్త్ కార్డులు సక్రమంగా అమలు జరగడం లేదని ఆరోపించారు. పదవీ విరమణ అనంతరం పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిలు, ప్రయోజనాలను అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని ఆరోపించారు. సరెండర్ లీవ్ మరియు ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని వారు కోరారు. పెన్షనర్లకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను వెంటనే నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన వారి సేవలను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య భద్రతను కల్పించే దిశగా పాలకులు కృషి చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి జె.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఓబుల్ రెడ్డి, ఆర్.శివ మోహన్, ఎస్.మస్తాన్ భాష, ఎస్.శివశంకర్ రెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, బి.శ్రీరాముల రెడ్డి, జె.వి.శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యావంతుడైన యువ నాయకుడికి సర్పంచ్ బరిలో అవకాశం

కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ వైసీపీ మద్దతు అభ్యర్థిగా భోగం కిరణ్ కుమార్..



కంబదూరు నవంబర్:20 (ప్రజా జ్యోతి): న్యూస్ రిపోర్టర్ ఖాన్కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా భోగం కిరణ్ కుమార్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. ఉన్నత విద్యావంతుడైన యువకుడిగా, రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబ వారసుడిగా ఆయన అభ్యర్థిత్వం స్థానికంగా చర్చనీయాంశంగా మారుతోంది. భోగం కిరణ్ కుమార్ (ఎంసీఏ) వంటి ఉన్నత విద్యను అభ్యసించారు. విద్యతో పాటు సామాజిక అవగాహన, ప్రజాసేవ పట్ల ఆసక్తి కలిగిన యువకుడిగా గ్రామ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా రాజకీయంగా నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు గ్రామ పంచాయతీ పాలనపై కుటుంబ అనుభవం కూడా కలిసివస్తోంది.కిరణ్ కుమార్ పెద్దనాన్న భోగం రాజగోపాల్, తండ్రి భోగం కిష్టప్ప, గతంలో కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచులుగా ఎన్నికై ప్రజలకు సేవలందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో తమదైన పాత్ర పోషిస్తూ రాజకీయంగా మంచి గుర్తింపు సంపాదించారు. ఇప్పుడు అదే కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ మూడో తరంగా భోగం కిరణ్ కుమార్ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలవడం ప్రాధాన్యత సంతరించు కుంది.ఒకవైపు గతంలో గ్రామానికి సేవలందించిన కుటుంబ రాజకీయ అనుభవం.. మరోవైపు ఉన్నత విద్యను అభ్యసించిన యువతరం ఆలోచనలు.. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో కిరణ్ కుమార్ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతున్నారు.యువతకు ప్రాధాన్యత, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, గ్రామ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రజల మద్దతు కూడగట్టడమే ఆయన ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.గతంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సర్పంచులుగా పనిచేసిన నేపథ్యంలో, ఇప్పుడు వారి వారసుడిగా భోగి కిరణ్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగుతుండటంతో కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.. ఇది ఇలా ఉండగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న తనకు ప్రజల అమూల్యమైన ఆశీస్సులు, ఆదర అభిమానాలు, మద్దతు అందించాలని భోగం కిరణ్ కోరుతున్నారు..

మంచి మనసుకు ఓటు తో బాటలు వేస్తారా...?

:-నిజాయితీకి పట్టం కడతారా..?

:-ప్రజల మనిషిగా పేరు ప్రతిష్టలు

-- ప్రజలు అతని వైపు మొగ్గు

-- ప్రజాదరణ లో ఉన్న నాయకుడు

:-వైస్సార్సీపీ బుజ్జి స్వామి సతీమణి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు



కౌతాళం,నవంబర్ 20 ప్రజా జ్యోతి మండల కేంద్రం కౌతాళం మేజర్ గ్రామ పంచాయతి వైస్సార్సీపీ సర్పంచ్ అభ్యర్థిగా బుజ్జి స్వామి సతీమణి శివమ్మా సర్పంచ్ ఎన్నికల నామినేషన్ వేశారు శుక్రవారం వారు వైస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కౌతాళం దేశాయ్ కుటుంబం ఆదేశాల మేరకు నామినేషన్ వేశారు ఇది ఇలా ఉండగా ప్రజల మనిషిగా ప్రజా సేవకే ఎల్లప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ అందుబాటలో ఉంటున్న నాయకుడు బుజ్జి స్వామి అని గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు అభిప్రాయం కార్యకర్తలు నాయకులు కోసం ఎల్లప్పుడు అందుబాటలో ఉంటూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు ఇటీవల గ్రామం లో పలు కాలనీ లో సీసీ రోడ్స్ డ్రైనేజీ కాలువలు గ్రావెల్స్ రోడ్స్ వంటి అభివృద్ధి పనులు చేసారు కుల మత బేధాలు లేకుండా అందరిని కలుపుకొనిపోతున్నారని గ్రామ ప్రజలు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు బుజ్జి స్వామిని గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజా అభిప్రాయం

వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామి రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి): నియోజక వర్గంలోని పామిడి పట్టణంలో గురువారం టీడీపీకి చెందిన కొందరు వ్యక్తులు వైఎస్సార్సీపీ వార్డు మెంబర్లు, నాయకులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడంతో పాటు వారిపై దాడులకు పాల్పడిన ట్లు వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న వైఎస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జ్ వై. వెంకటరామి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వై. నైరుతి రెడ్డి శుక్రవారం పామిడి వెళ్లి బాధిత వైఎస్సార్సీపీ నాయకులకు అండగా నిలవడంతో పాటు, వారికి నామినేషన్లు వేయించేం దుకు బయలుదేరారు. అయితే, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి పామిడికి వెళ్లకుండా గుంతకల్లు పట్టణ పోలీసు లు అడ్డుకున్నారు. వై. వెంకటరామి రెడ్డి నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయనను బయటకు వెళ్లనీయకుండా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వై. వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ పామిడి పట్టణంలో వైఎస్సార్సీపీ నాయకులు, వార్డు మెంబర్లపై దాడులకు పాల్పడుతూ, నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం.. నాయకులు, కార్యకర్తల మధ్య నామినేషన్ వేసిన ఆర్.ఎమ్.మల్లికార్జున రెడ్డి



కౌతాళం నవంబర్ 20 ప్రజా జ్యోతి కౌతాళం మండలం రౌడూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆర్. ఎమ్.మల్లికార్జున రెడ్డి శుక్రవారం రోజున నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గ్రామంలో ప్రజల ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలిచిన ఆయన నామినేషన్ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఎం. సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి తదితర వైసీపీ నాయకులు పాల్గొని ఆర్.ఎమ్ మల్లికార్జున రెడ్డికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన,తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధి వంటి ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామ ప్రజల మద్దతు, ఆశీస్సులతో ఆర్. ఎమ్.మల్లికార్జున రెడ్డిని సర్పంచ్‌గా గెలిపించాలని వైసీపీ నాయకులు కోరారు. నామినేషన్ కార్యక్రమంతో రౌడూరు గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

శ్రీకాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం



గుంతకల్లు నవంబర్ 20 (ప్రజా జ్యోతి): కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి అనుబంధ దేవాలయం నందు శుక్రవారం కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా శ్రీకాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం నందు "మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము" విశాలాక్షి అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహించబడింది. మీ పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామికి బంగారు చైన్ విరాళం ఇచ్చిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయుల,బి. జయమ్మ



కౌతాళం నవంబర్ 20 ప్రజా జ్యోతి శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి దేవస్థానం ఉరుకుంద. శుక్రవారం రోజున ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బి. రామాంజనేయులు మరియు శ్రీమతి బి. జయమ్మ శ్రీ స్వామి వారిని దర్శించుకుని అలాగే శ్రీ స్వామివారికి 32 గ్రాముల బంగారు చైను శ్రీ స్వామివారికి విరాళముగా ఇచ్చి ఉన్నారు.వారికి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి శ్రీమతి కే. వాణి మరియు పర్యవేక్షకులు శ్రీ కె వెంకటేశ్వరరావు వారికి ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు జె వీరప్ప స్వామి మరియు సీనియర్ అసిస్టెంట్ జి.విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్‌గా చూడి ఉలిగయ్య బాధ్యతల స్వీకరణ!

-4 దశాబ్దాల రాజకీయ ప్రస్థానానికి గుర్తింపు

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి





కౌతాళం,నవంబర్ 20 ప్రజా జ్యోతి కర్నూలు జిల్లా పరిషత్ నూతన చైర్మన్‌గా కౌతాళం జడ్పీటీసీ సభ్యుడు చూడి ఉలిగయ్య బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్‌గా చూడి ఉలిగయ్య.వైస్ చైర్మన్‌గా డాక్టర్ షేక్ సాధిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నూతన చైర్మన్,వైస్ చైర్మన్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు.టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న చూడి ఉలిగయ్యకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కౌతాళం మండలం గోతులదొడ్డి గ్రామానికి చెందిన ఆయన గతంలో గ్రామ సర్పంచ్‌గా,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఏపీ వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారు. రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ పట్ల విధేయతను కొనసాగించారు.నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు,డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, బొగ్గుల దస్తగిరి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చూడి ఉలిగయ్య కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బదినేహాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బి.ఏ.విజయలక్ష్మి



కౌతాళం నవంబర్ 20 ప్రజా జ్యోతి బదినేహాల్ మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైస్సార్ పార్టీ మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి బలపరుస్తున్న అభ్యర్థి శ్రీ బి.డి.అత్రి తనయ గౌడ సతీమణి శ్రీమతి బి.ఏ.విజయ లక్ష్మి ,శ్రీ మతి బి.వి.లలితమ్మ కుటుంబ సభ్యులు మరియు ఆత్మీయ మిత్రులు,అభిమానుల మధ్య శుక్రవారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.అన్ని వర్గాల నుండి 12 వార్డులకు గాను మెంబర్లు కూడ నామినేషన్ వేశారు.మా కుటుంబం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కుల,మత,వర్గ భేదాలు లేకుండ గ్రామ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా సేవలు అందిస్తున్నాము.ఏ కుటుంబానికి కష్టం వచ్చిన అండగ నిలుస్తామని తెలిపారు.పెద్దల అడుగుజాడలో నడుస్తూ,మా పెద్దలను,అత్రి గౌడని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఋణపడి ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో తాగునీరు,యువతి యువకులకు,వృద్ధులకు అన్ని వర్గాల వారికి ప్రాధాన్యతనిస్తూ,గ్రామంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చేయడానికి కృషి చేస్తూ అన్ని విదాలుగా గ్రామ అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకుడు బి.ఆర్.వీరభద్ర గౌడ,బి.ఆర్.రఘునాథ గౌడ,వారి వారసులు బి.ఆర్.రాఘవేంద్ర గౌడ,సాయి గౌడ,కార్తిక్ గౌడ,రవి గౌడ,మాజీ సర్పంచ్ ప్రసన్న గౌడ, విశ్వనాథ రెడ్డి,ఉమా కాంత రెడ్డి,మూదుక రెడ్డి,వెంకట రెడ్డి,శివ కుమార్ స్వామి,సిపిఎం.ఈరన్న, పీర్ మమ్మద్, డిస్మాప్ మాబుసాబ్,శివన్న, తలారి పెద్ద బసన్న, చిన్న రెడ్డప్ప, గురుమూర్తి,లక్ష్మన్న, ఖాదర్,కుళాయి. బాషా ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గుడికల్ సర్పంచ్ అభ్యర్థిగా వై. కుమార్ గౌడ్ నామినేషన్



ఎమ్మిగనూరు,నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గుడికల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వై. కుమార్ గౌడ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వై. రుద్ర గౌడ్ తనయుడిగా గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు.ఈ సందర్భంగా వై. రుద్ర గౌడ్ మాట్లాడుతూ, తమ కుటుంబం తరతరాలుగా గ్రామ రాజకీయాల్లో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేసిందన్నారు. తన తాత వై. గాదె లింగగౌడ్ పార్లమెంట్ సభ్యుడిగా, వీరభద్ర గౌడ్ రాజకీయ నాయకుడిగా గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజాసేవ, గ్రామాభివృద్ధి లక్ష్యంగా తన మునిమనవడు వై. కుమార్ గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడప్ప గౌడ్, పురుషోత్తం గౌడ్, నవీన్ గౌడ్, వీరభద్ర గౌడ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎన్. చంద్రశేఖర్



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) కమ్యూనిస్టులపై బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు, వక్రీకరణలతో కూడిన ప్రచారాన్ని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎన్. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఉదయం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విజయవాడలో బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రచురించిన 'జాతీయ భావం కొరవడిన కమ్యూనిస్టులు' పుస్తకావిష్కరణ సభలో జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్రపై బీజేపీ, ఆర్ ఎస్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు చరిత్రను వక్రీకరించేలా ఉన్నాయని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూ నిస్టులు కీలక పాత్ర పోషించారని, బ్రిటిష్ పాలకుల కుట్ర కేసులను ఎదుర్కొంటూ అనేక త్యాగాలు చేశారని పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల హక్కుల కోసం కమ్యూనిస్టులు సాగించిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. గాంధీజీ హత్యకు బాధ్యులెవరో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్రలేని శక్తులు నేడు జాతీయత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక సామాజిక మార్పులు, సంక్షేమ కార్యక్రమాలకు పునాదులు పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల్లో బీజేపీపై విశ్వాసం తగ్గుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులపై పాత ఆరోపణలను మళ్లీ తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో వాస్తవ చరిత్రపై అవగాహన కల్పించేందుకు సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ భవిష్యత్తులో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి. చంద్రమోహన్ రాజు, జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య, పార్టీ సభ్యులు రామరాజు, కే. బాబు, సంజీవ రాయుడు, జయరామరాజు, జైపాల్, పోతురాజు రమణ, మూర ఈశ్వర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి బలపరిచిన అభ్యర్థిగా స్టేషన్ రామలక్ష్మి నామినేషన్ దాఖలు!

:-స్టేషన్ బసవరాజు సతీమణి రామలక్ష్మి ఎన్నికల బరిలోకి..

నామినేషన్ పత్రాలు సమర్పణ



కౌతాళం నవంబర్ 20 ప్రజా జ్యోతి కౌతాళం మండల పరిధిలోని ఏరిగేరి గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా స్టేషన్ బసవరాజు సతీమణి స్టేషన్ రామలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్ణీత అధికారుల వద్ద తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఎన్నికల బరిలోకి దిగిన స్టేషన్ రామలక్ష్మికి కుటుంబ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు మద్దతుగా నిలిచారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు అభ్యర్థి తరఫు వారు తెలిపారు.నామినేషన్ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కార్తీక ఏకాదశి.. కోదండరామాలయంలో భక్తుల సందడి

- తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

- ప్రత్యేక పూజలు, హారతులతో ఆధ్యాత్మిక శోభ





పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్: శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన పర్వదినం ఏకాదశి. అందులోనూ పవిత్ర కార్తీక మాసంలో వచ్చే ఏకాదశికి విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉండటంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం జిల్లా పొందూరు మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కోదండరామస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. పొందూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పురోహితులు జగన్నాథ ఆచార్యులు వేదమంత్రోచ్ఛారణల నడుమ శ్రీ కోదండరామ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి హారతులు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాస పవిత్రతకు అనుగుణంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

కొంచాడ సర్పంచ్ అభ్యర్థిగా చింతాడ శివకుమార్ నామినేషన్

- రాజకీయ అనుభవం.. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి



పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:పొందూరు మండలం కొంచాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా చింతాడ శివకుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తన అనుచరులు, గ్రామస్థులతో కలిసి పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా చింతాడ శివకుమార్ మాట్లాడుతూ కొంచాడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు. కొంచాడ రైల్వే స్టేషన్, యగాడపేట, లోట్టపేట గ్రామాల ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పన, గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

సనాతన ధర్మమే మానవాళికి మార్గదర్శకం

-ధర్మవీర్ వేదికపై విజయ తపస్వి,గోపాల నాయుడు ప్రసంగం

-డిసెంబర్ 6న భగవాన్ పురంలో చండీయాగం, వనభోజనాలు



కూనవరం, నవంబర్ 20, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు) .శబరీ,గోదావరి సంఘం నందు వెలసిన కూనవరం శివాలయం నందు ధర్మవీర్ ఆధ్యాత్మిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభ నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ధర్మవీర్ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు విజయతపస్వి, గోపాల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని హిందూ భక్తులకు వివరించా రు.సనాతన ధర్మం ప్రపంచా నికి శాంతి,సహనం,సేవా భావాన్ని నేర్పిందని, కలియు గంలో మానవాళికి ధర్మమే రక్షణ కవచమని ఆయన అ న్నారు.పూర్వీకుల ఆచారా లు,సంస్కృతిని కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి హిందు వుపై ఉందని పిలుపు నిచ్చారు. కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 6వ తేదీన కూనవరం మండలం భగవాన్ పురం నందు ఘనంగా చండీయాగం మరియు వనభోజనాలు నిర్వహి స్తున్నట్లు ఆయ న తెలిపారు. భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ రాధాకృష్ణ,సోముల శ్రీనివా సు,నారాయణ, శంకరయ్య, కోట్ల వెంకటేష్, పల్లంటి వెంకటే శ్వరి,రాములయ్య,ధర్మవీర్ వేదిక సభ్యులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి. శంఖవరం అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తా!

వైసీపీ సర్పంచ్ అభ్యర్థి పర్వత జానకీ దేవి





శంఖవరం, నవంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్): గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే శంఖవరం గ్రామ సమగ్ర అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తానని వైసీపీ సర్పంచ్ అభ్యర్థి పర్వత జానకీ దేవి కోరారు. శుక్రవారం గ్రామంలోని వైష్ణవి మాన్యం కాలనీతో పాటు పలు వీధుల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సంద ర్భంగా పర్వత జానకీ దేవి మాట్లా డుతూ గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయడం, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తనకు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో యువ నాయకుడు పర్వత వివేక్, పగడాల బాబ్జి, గుద్దాటి నాగేశ్వరరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు జడ్పిటిసి సభ్యురాలిగా బోరెడ్డి ఇందు రెడ్డి ప్రమాణ స్వీకారం



దువ్వూరు, నవంబరు20 (ప్రజా జ్యోతి) దువ్వూరు మండల జడ్పిటిసి సభ్యురాలుగా బోరెడ్డి ఇందురెడ్డి ప్ర మాణ స్వీకారం చేశారు. శుక్రవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయం నందు జిల్లాలోని జడ్పీటీసీలు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా దువ్వూరు మండల జడ్పిటిసి సభ్యురా లుగా బోరెడ్డి ఇందురెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దువ్వూరు మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి ,టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి , బోరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

కౌతాళం సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా ముల్లా ఫరీదా.. చివరి రోజు నామినేషన్ దాఖలు!

రైతు బిడ్డగా.. ప్రజాసేవే లక్ష్యంగా కౌతాళం సర్పంచ్ బరిలోకి ముల్లా మున్ని!

ముల్లా మౌలా సాబ్ కుమార్తె మున్ని ముందడుగు.. ఎల్ఎల్బీ పూర్తి చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పం,



కౌతాళం,నవంబర్ 20 ప్రజా జ్యోతి కౌతాళం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ముల్లా మౌలా సాబ్ కుమార్తె ముల్లా మున్ని స్వతంత్ర అభ్యర్థిగా (రెబల్ అభ్యర్థిగా) ఎన్నికల బరిలో నిలవాలని నిర్ణయించుకోవడం ఆసక్తికరంగా మారింది. రైతు కుటుంబంలో జన్మించి, ప్రజల మధ్య పెరిగిన మున్ని గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ముల్లా మౌలా సాబ్ రైతుగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ కుటుంబాన్ని తీర్చిదిద్దారు. రైతు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన మున్ని ఉన్నత విద్యను అభ్యసించి ఎల్ఎల్బీ పూర్తి చేశారు. విద్యతో పాటు సమాజంపై అవగాహన కలిగి, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయాలనే ఆలోచనతో ప్రజాసేవ వైపు అడుగులు వేస్తున్నారు. కౌతాళం గ్రామం గతంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పాలకవర్గాలను చూసింది. ప్రతి ఒక్కరూ తమ తమ కాలంలో గ్రామానికి సేవలు అందించారు. ఇప్పుడు రాబోయే ఎన్నికల సందర్భంగా గ్రామ భవిష్యత్తు, అభివృద్ధి, ప్రజల అవసరాలు ప్రధానంగా చర్చకు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో మున్ని ముందుకు వస్తున్నారు.తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, రైతుల సమస్యలు, మహిళలకు అవసరమైన సదుపాయాలు, యువతకు అవకాశాలు వంటి గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించి తన వంతు కృషి చేయాలనే సంకల్పంతో ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే ప్రాధాన్యం!

ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ఒక భాగం మాత్రమే. రాజకీయ పార్టీలు వేరైనా గ్రామం ఒక్కటే, గ్రామ ప్రజల అవసరాలు ఒక్కటే. వ్యక్తిగత విమర్శలు, రాజకీయ విభేదాలకు తావులేకుండా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ఆలోచించాల్సిన అవసరం ఉంది.ప్రజాస్వామ్యంలో ప్రతి అభ్యర్థికి పోటీ చేసే హక్కు ఉంది. అభ్యర్థుల విద్యార్హతలు, ఆలోచనలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత, గ్రామ అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి తమకు నచ్చిన నిర్ణయం తీసుకునే హక్కు ప్రజలదే.రైతు కుటుంబ నేపథ్యం, న్యాయ విద్య, ప్రజాసేవ చేయాలనే ఆకాంక్షతో ముల్లా మున్ని సర్పంచ్ ఎన్నికల బరిలోకి రావడం కౌతాళం గ్రామ ఎన్నికలలో ప్రస్తావనీయమైన పరిణామంగా నిలుస్తోంది.

ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 699 నామినేషన్లు.

ఆలమూరు, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆలమూరు మండలంలో ఈ నెల 29వ తేదీన జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. నవంబర్ 18 నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 699 నామినేషన్లు దాఖలైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు వెల్లడించారు.

మూడు రోజుల నామినేషన్ల వివరాలు:

సర్పంచ్ స్థానాలకు నవంబర్ 18వ తేదీన 14, 19వ తేదీన 41, 20వ తేదీన 51 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తంగా 106 నామినేషన్లు నమోదయ్యాయి.

వార్డు సభ్యుల స్థానాలకు

నవంబర్ 18వ తేదీన 32, 19వ తేదీన 229, 20వ తేదీన 332 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తంగా 593 నామినేషన్లు నమోదయ్యాయి.

గ్రామాల వారీగా దాఖలైన నామినేషన్లు:

1. ఆలమూరు: సర్పంచ్ -- 11, వార్డు సభ్యులు -- 42.
2. బడుగువానిలంక: సర్పంచ్ -- 5, వార్డు సభ్యులు -- 34.
3. చెముడులంక: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 36.
4. చింతలూరు: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 34.
5. చొప్పెల్ల: సర్పంచ్ -- 7, వార్డు సభ్యులు -- 29.
6. గుమ్మిలేరు: సర్పంచ్ -- 8, వార్డు సభ్యులు -- 22.
7. జొన్నాడ: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 53.
8. కలవచర్ల: సర్పంచ్ -- 5, వార్డు సభ్యులు -- 21.
9. మడికి: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 35.
10. మోదుకూరు: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 20.
11. మూలస్థాన అగ్రహారం: సర్పంచ్ -- 9, వార్డు సభ్యులు -- 43.
12. నర్సిపూడి: సర్పంచ్ -- 9, వార్డు సభ్యులు -- 36.
13. నవాబుపేట: సర్పంచ్ -- 4, వార్డు సభ్యులు -- 24.
14. పెదపళ్ల: సర్పంచ్ -- 8, వార్డు సభ్యులు -- 44.
15. పెనికేరు: సర్పంచ్ -- 3, వార్డు సభ్యులు -- 18.
16. పినపళ్ల: సర్పంచ్ -- 6, వార్డు సభ్యులు -- 42.
17. సంధిపూడి: సర్పంచ్ -- 5, వార్డు సభ్యులు -- 28.
18. సూర్యారావుపేట: సర్పంచ్ -- 6, వార్డు సభ్యులు -- 32.



నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగియడంతో ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తదుపరి దశలైన నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నారు. సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలు, నిర్దేశిత అర్హతలు, నామినేషన్ పత్రాల్లోని వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హమైన నామినేషన్లను నిర్ణయించనున్నారు.నామినేషన్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరూ పోటీలో ఉన్న అభ్యర్థులుగా పరిగణించబడరని, పరిశీలన అనంతరం అర్హత పొందినవారు,నామినేషన్ల ఉపసంహరణ(విత్ డ్రా)ఈ 24 వ తేదీ గడువు ముగిసిన తర్వాత తుది పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలు స్పష్టమవుతాయని ఎన్నికల ప్రక్రియలో గమనించాల్సి ఉంది.మొత్తంగా ఆలమూరు మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 106, వార్డు సభ్యుల స్థానాలకు 593 కలిపి 699 నామినేషన్లు దాఖలు కావడంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది.

గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

జెడ్పీ తొలి సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్. కార్యాలయ భవన నిర్మాణానికి రూ.రెండు కోట్లు ప్రకటించిన కలెక్టర్



బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా పరిషత్ నూతన పాలకవర్గం తొలి సమావేశం శుక్రవారం చైర్‌పర్సన్ పూషడపు రోహిణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన సభ్యులకు మంత్రి అభినందనలు తెలియజేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి జెడ్పీటీసీ సభ్యులు అందుబాటులో ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నూతన పాలకవర్గం ఏర్పాటైన నేపథ్యంలో జిల్లా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.రెండు కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించిన కలెక్టర్‌ను మంత్రి ప్రత్యేకంగా సన్మానించారు.జిల్లా తొలి జెడ్పీ చైర్‌పర్సన్ పూషడపు రోహిణి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడంతో పాటు ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. వైస్ చైర్‌పర్సన్ కలవకూరి పిచ్చమ్మ తనపై ఉంచిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు.బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్య, పరిశ్రమలు, యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, బాపట్ల ఆర్డీఓ హరికుమార్, జెడ్పీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

జిన్నూరులో ట్యాంకర్ తో మంచినీరు పంపిణీ చేస్తున్న కూటమి సర్పంచ్ అభ్యర్థి.

పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 20. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం జిన్నూరులో కూటమి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా నిలుచున్న పెన్మత్స నరసింహ గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. ప్రచారం జరుగుతున్నప్పుడు ఒక ప్రాంతంలో తాగు నీటి సరఫరా సమస్య ఆయన దృష్టికి వచ్చింది. వెంటనే వారి తండ్రి గారయిన జగన్నాధ రాజు పేరు మీద సొంత ట్యాంకర్ తో ఆ ప్రాంతానికి త్రాగు నీరు పంపిణీ చేయించారు ఇది ఆ ప్రాంతంలో త్రాగు నీటి సమస్య పరిష్కరింపబడే వరకూ పంపిణీ కొనసాగిస్తామని అయన తెలిపారు.



చొప్పెల్లలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు.



ఆలమూరు, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో హైవే సమీపంలో నిర్మించనున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివారి భారీ విగ్రహ ప్రతిష్ఠాపన నిర్మాణ పనులకు సంబంధించి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివారి విగ్రహ నిర్మాణ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.స్వామివారి దివ్య ఆశీస్సులు చొప్పెల్ల గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిభావంతో కార్యక్రమాన్ని కొనసాగించారు.

అతివేగంతో కారు బీభత్సం.. 35 కేజీల గంజాయి గుట్టురట్టు!

ఎటపాక వద్ద ప్రహరీ గోడను, రెండు వాహనాలను ఢీకొట్టిన కియా కారు

తనిఖీల్లో బట్టబయలైన అక్రమ రవాణా

ఇద్దరు నిందితుల అరెస్ట్, మరో ఇద్దరు పరారీ



ఎటపాక, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): గంజాయి అక్రమ రవాణాదారుల అతివేగం వారి గుట్టును రట్టు చేసింది. అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి ప్రహరీ గోడను, మరో రెండు వాహనాలను ఢీకొట్టడంతో 35 కేజీల గంజాయి అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన శుక్రవారం ఎటపాక గ్రామంలో చోటుచేసుకుంది.

అసలేం జరిగిందంటే..

ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్‌కు కియా కారులో కొందరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఎటపాక గ్రామం వద్దకు రాగానే వాహనాన్ని అతివేగంగా నడపడంతో కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఉన్న ఇటుకల ప్రహరీ గోడను మరియు అక్కడే ఉన్న మరో రెండు వాహనాలను బలంగా ఢీకొట్టింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

తహసీల్దార్ సమక్షంలో తనిఖీలు.. గంజాయి స్వాధీనం

ప్రమాద సమాచారం అందుకున్న ఎటపాక పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అప్పలరాజు, గెజిటెడ్ అధికారి అయిన ఎమ్మార్వో కె. శ్రీనివాసరావు మరియు మధ్యవర్తులతో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గురైన కియా కారును క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో రెండు గంజాయి సంచులు లభించాయి. వాటిని తూకం వేయగా ఒక సంచిలో 17 కేజీలు, మరో సంచిలో 18 కేజీల చొప్పున మొత్తం సుమారు 35 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

ఇద్దరి అరెస్ట్.. మరో ఇద్దరి కోసం గాలింపు

ఈ ఘటనపై ఎటపాక పోలీసులు క్రైమ్ నంబర్ 110/2026 (యూ/ఎస్ 281 బి.ఎన్.ఎస్, 8(సి) ఆర్/ డబ్ల్యు 20(బి)(సి) ఎన్ డి పి ఎస్ యాక్ట్) కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా తెలంగాణ రాష్ట్రం, సిద్ధిపేట జిల్లా, బెజ్జంకి గ్రామం మరియు మండలానికి చెందిన ఏ3 బండి రాము (32), తండ్రి మల్లేశం మరియు ఏ4 అన్నలదాసు రామకృష్ణ (కృష్ణ, కిట్టు) (37), తండ్రి ఎల్లయ్యలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన ఏ1, ఏ2 పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా ఈ గంజాయి అక్రమ రవాణా నెట్‌వర్క్ వెనుక ఉన్న ఇతర వ్యక్తులను కూడా గుర్తించేందుకు పూర్తిస్థాయిలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పొందూరు జడ్పీటీసీగా బలగ రాధాకుమారి ప్రమాణ స్వీకారం

- మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో బాధ్యతల స్వీకరణ



పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్: శ్రీకాకుళం జిల్లా పరిషత్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పొందూరు మండల జడ్పీటీసీ సభ్యురాలిగా రాపాక గ్రామానికి చెందిన బలగ రాధాకుమారి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు సతీమణి అయిన ఆమె జిల్లా పరిషత్ సీఈఓ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, అమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. వారి సమక్షంలో బలగ రాధాకుమారి ప్రమాణ స్వీకారం చేసి జడ్పీటీసీగా బాధ్యతలు స్వీకరించారు.

సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవండి

- ప్రజా సంక్షేమం ... పట్టణ ప్రగతే లక్ష్యం వార్డుల సమగ్ర అభివృద్ధికి కూటమికి పట్టం కట్టండి
- 13వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించిన టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి కూన ప్రమీల
- ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. భరోసా కలుస్తూ ప్రమీలమ్మ ప్రచారం
- మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడమే ధ్యేయం
- ప్రజల ఆదరణతో పట్టణాన్ని ప్రగతి పథంలో నడిపిస్తా : టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థి కూన ప్రమీల







ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్: పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ,స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల పిలుపునిచ్చారు. ఆమదాలవలస పురపాలక సంఘం ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 13వ వార్డులో శుక్రవారం ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను, మహిళలను, పెద్దలను ఆప్యాయంగా పలకరించారు. వారి వద్దకు నేరుగా వెళ్లి స్థానిక సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాలు, వార్డులో నెలకొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని, పట్టణంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తూ, వార్డుల వారీగా సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కూన రవికుమార్ నాయకత్వం, కూటమి ప్రభుత్వ సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, ప్రజా సంక్షేమం, పట్టణ ప్రగతికి తోడ్పాటునందించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో బాపట్ల తొలి జెడ్పీ పాలకవర్గం ఎన్నిక

చైర్‌పర్సన్‌గా పూషడపు రోహిణి, వైస్ చైర్‌పర్సన్‌గా కలవకూరి పిచ్చమ్మ ఏకగ్రీవం



బాపట్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లా పరిషత్‌కు తొలి పాలకవర్గం కొలువుదీరింది. జిల్లా తొలి జెడ్పీ చైర్‌పర్సన్‌గా పూషడపు రోహిణి, వైస్ చైర్‌పర్సన్‌గా కలవకూరి పిచ్చమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పరోక్ష ఎన్నికల ప్రక్రియలో ఈ ఎంపిక పూర్తయింది. ఎన్నికల అనంతరం నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడంతో జిల్లాలో పరిషత్ పరిపాలనకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. తొలుత ఇరవై మంది జెడ్పీటీసీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు నామినేషన్లు స్వీకరించగా, ఒక్కొక్క పదవికి ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం వారికి ఎన్నిక ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు పూల మొక్కలు అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ హరికుమార్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కర్నూల్ జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ షేక్ సాధిక.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ రాఘవేంద్ర. కర్నూలు జడ్పీ వైస్ చైర్ పర్సన్ పదవి డాక్టర్ షేక్ సాధికకు దక్కింది.ఈమె దేవనకొండ జడ్పిటిసిగా గెలుపొందారు.ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు గారు మరియు ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి గారికి డాక్టర్ షేక్ షాదికా కృతజ్ఞతలు తెలిపారు దేవనకొండ మండలం అభివృద్ధికి కృషి చేస్తూ గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని. మరియు త్రాగినీరు రహదారులు పారిశుద్ధ్యం వంటి సదుపాయాలు మెరుగుదలకు కృషి చేస్తానన్నారు.

చెన్నై నుంచి వస్తూ మడికి యువ రైతు సలాది శ్రీధర్ అదృశ్యం,ఐదు రోజులైనా లభించని ఆచూకీ.



ఆలమూరు, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన యువ రైతు సలాది శ్రీధర్ అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. చెన్నైలో ఇంజనీరింగ్ చదువుతున్న తన కుమారుడిని చూసేందుకు వెళ్లిన ఆయన, తిరుగు ప్రయాణంలో కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఐదు రోజులుగా ఆయన ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీధర్ ఈ నెల 14వ తేదీన మడికిలోని తన ఇంటి నుంచి చెన్నై బయలుదేరి, 15వ తేదీన అక్కడికి చేరుకున్నారు. చెన్నైలో ఇంజనీరింగ్ చదువుతున్న తన కుమారుడితో కొంత సమయం గడిపిన అనంతరం అదే రోజు వైబీఎం ట్రావెల్స్‌కు చెందిన బస్సులో రాజమండ్రికి తిరుగు ప్రయాణమయ్యారు. రాజమండ్రి వరకు టికెట్ తీసుకున్న ఆయన, మార్గమధ్యలో రావులపాలెం లేదా మడికి వద్ద దిగాల్సి ఉంది. అయితే 16వ తేదీ ఉదయం తొమ్మిది గంటలు దాటినా శ్రీధర్ ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయనకు ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు. సాయంత్రం వరకు ఎదురుచూసినా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆలమూరు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు విచారణ చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తిరుగు ప్రయాణంలో చెన్నై వెళ్తున్న అదే ట్రావెల్స్ బస్సును జొన్నాడ సెంటర్ వద్ద పోలీసులు విచారించగా, శ్రీధర్ డ్రైవర్ వెనుక సీటులో కూర్చున్నట్లు గుర్తున్నప్పటికీ, ఆ తర్వాత ఎక్కడ దిగారనే విషయం తెలియదని బస్సు సిబ్బంది తెలిపినట్లు సమాచారం. అలాగే చెన్నైలోనూ విచారణ జరపగా, అక్కడి సీసీ కెమెరా దృశ్యాల్లో శ్రీధర్ బస్సు ఎక్కినట్లు గుర్తించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.సుమారు 20 ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన యువ రైతు శ్రీధర్. ఆయన తండ్రి సూర్యనారాయణ గతంలో సైన్యంలో పనిచేశారు. ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి ఈ పరిస్థితి ఎదురుకావడంతో శ్రీధర్ ఏమయ్యారో తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించండి

సలాది శ్రీధర్ ఆచూకీ తెలిసిన వారు ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నంబర్ 94409 04849 లేదా కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ 99481 99374కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీధర్ ఆచూకీ గుర్తించేందుకు పోలీసుల విచారణకు సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కోన రఘుపతి ప్రచార జోరు

చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్‌బాబుతో కలిసి ఇంటింటి ప్రచారం. ప్రజా మద్దతుతో విజయం సాధిస్తామని ధీమా

బాపట్ల నవంబర్ 20 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రచారం ఊపందుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్‌బాబుతో కలిసి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తూ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కోన రఘుపతి ప్రజలతో మమేకమవుతూ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. బాపట్ల పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, స్థానిక సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని అభ్యర్థులకు సూచించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.చైర్మన్ అభ్యర్థి కాగిత సుధీర్‌బాబు మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆదరాభిమా నాలతో విజయం సాధిస్తే బాపట్ల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. వార్డుల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కోన రఘుపతి ప్రచారంలో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజల మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తోంది.



బాపట్ల మున్సిపల్ పీఠమే లక్ష్యంగా కూటమి ప్రచార వ్యూహం

మంత్రి అనగాని ఆధ్వర్యంలో నేతల మంతనాలు. మసీదులో ఇస్కా సునీల్‌కు ఘన స్వాగతం. గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ ప్రచారం

బాపట్ల నవంబర్ 20 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకత్వం వ్యూహాలకు పదును పెడుతోంది. ఈ నెల 26 తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి డాక్టర్ ఇస్కా సునీల్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపునకు అగ్రనేతలు రంగంలోకి దిగారు. రాష్ట్ర రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయాన్ని సందర్శించి కూటమి ముఖ్య నేతలతో ఎన్నికల పరిస్థితులపై చర్చించారు.ఈ సమావేశంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఎమ్మెల్సీ పోతుల సునీత, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మువ్వల వెంకట రమణారావు, జిల్లా ఇన్‌చార్జి గాజుల వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. వార్డుల వారీగా ఎన్నికల పరిస్థితులు, ప్రచార సరళి, కూటమి పార్టీల మధ్య సమన్వయం, అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు.మరోవైపు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇస్కా సునీల్ పట్టణంలోని మసీదులో నిర్వహించిన శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన ఆయనకు మసీదు పెద్దలు, కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇస్కా సునీల్ మాట్లాడుతూ బాపట్ల అన్ని మతాలు, వర్గాల సమైక్యతకు ప్రతీక అని, హిందూ, ముస్లిం, క్రైస్తవులంతా ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల సంక్షేమం, పట్టణ అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జనసేన నాయకుడు శివనారాయణ తదితరులు కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బాపట్లను అభివృద్ధిలో ముందంజలో నిలపాలంటే రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల వంటి సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాష, కాపు నాయకులు పెద్ది సుబ్రహ్మణ్యం, ఫరూద్దీన్, కరీముల్లా, బాజీ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒకవైపు అగ్రనేతల ఎన్నికల మంతనాలు, మరోవైపు క్షేత్రస్థాయి ప్రచారంతో బాపట్ల మున్సిపల్ ఎన్నికల రాజకీయం మరింత వేడెక్కింది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,